ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news
వేల రూ.5/ - పేజీలు : 8 గురువారం 2 అక్టోబర్ 2025 సంపుటి: 01, సంచిక : 79
PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## రూ. 60 వేలు కోట్లు దాటిన పండుగ సీజన్ అమ్మకాలు

ఈ ఏడాది పండుగ సీజన్‌కు భారీగా అమ్మకాలు జరుగుతున్నాయి. కేంద్రం ప్రకటించిన జీఎస్టీ సంస్కరణలతో అనేక నిత్యావసర వస్తువులపై ధరలు తగ్గడం, డిస్కౌంట్లు, క్విక్ డెలివరీలలో పెరుగుదల ఈ ఏడాది పండుగ సీజన్ అమ్మకాలను పెంచాయి.దీంతో మొదటి వారంలోనే అమ్మకాల విలువ దాదాపు రూ. 60,000 కోట్లకు చేరుకున్నాయి. ప్రముఖ మార్కెట్ ఇంటెలిజెన్స్ సంస్థ డాటమ్ ఇంటెలిజెన్స్ నివేదిక ప్రకారం, ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లు రూ. 60,700 కోట్ల ఆదాయాన్ని ఆర్జించాయి. ఇది గతేడాదితో పోలిస్తే 29 శాతం అధికం. మొత్తం ఈ ఏడాది పండుగ సీజన్ అమ్మకాలు 27 శాతం ఎక్కువగా రూ. 1.2 లక్షల కోట్లు దాటుతుందని అంచనా. అంతకుముందు,




# మాస్టర్ ప్లాన్ రెడీ!

- నది సమగ్రాభివృద్ధి పనులకు త్వరలో శ్రీకారం
- తొలి దశలో 20.5 కి.మీ. సుందరీకరణకు రూ.5,641 కోట్ల వ్యయం
- ఫేజ్%-%1ఏలో హిమాయత్‌సాగర్ నుంచి బాపూఘాట్ వరకు 9.5 కి.మీ. అభివృద్ధి
- ఫేజ్%-%1బీలో ఉస్మాన్‌సాగర్ నుంచి బాపూఘాట్ వరకు11 కి.మీ. సుందరీకరణ
- ఘన, జల వ్యర్థాల నుంచి విముక్తి.. 2 మీటర్ల లోతు వరకు పూడికతీత
- 24/7 గోదావరి జలాలు.. గండిపేట నుంచి బాపూఘాట్ వరకు బోటింగ్
- నదికి ఇరువైపులా 50 మీటర్ల మేర బఫర్ జోన్ అభివృద్ధి



హైదరాబాద్

మూసీ సుందరీకరణ దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయి. ఇటీవలే ఫ్యూచర్ సిటీ అభివృద్ధి పనులను ప్రారంభించిన సీఎం రేవంత్‌రెడ్డి.. త్వరలోనే మూసీ సమగ్రాభివృద్ధి పనులకు సైతం శ్రీకారం చుట్టనున్నారు. ఇందుకోసం మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎంఆర్‌డీసీఎల్) అధికారులు కసరత్తు చేస్తున్నారు. హైదరాబాద్‌లో మూసీ 55 కి.మీ. మేర ప్రవహిస్తుండగా..తొలి దశలో 20.5 కి.మీ. మేర నదిని పునరుజ్జీవింప చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించిన సంగతి తెలిసిందే. జంట జలాశయాలైన హిమాయత్‌సాగర్, గండిపేటల నుంచి బాపూఘాట్ వరకు రూ.5,641 కోట్ల వ్యయంతో మూసీ నది సుందరీకరణ చేపట్టనున్నారు. తొలి దశ మూసీ అభివృద్ధి పనుల కోసం రుణం మంజూరు చేసేందుకు ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ (ఏడీబీ) సుముఖత వ్యక్తం - మిగతా2లో





### జూబ్లీహిల్స్ అభ్యర్థిపై
## నివేదిక ఇవ్వండి

- ముగ్గురు మంత్రులు, పీసీసీ అధ్యక్షుడితో ముఖ్యమంత్రి సమావేశం
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించినట్లు సమాచారం
- సామాజిక సమీకరణాలు, క్షేత్రస్థాయిలో బలాబలాలు, ఇతర అంశాలన్నింటినీ పరిశీలించి ఈ ఎన్నికల్లో అభ్యర్థులను గుర్తించి పీసీసీకి నివేదికలు పంపాలని సీఎం స్పష్టం





నేడు విజయదశమి సందర్భంగా పత్రిక కార్యాలయానికి సెలవు. కావున రేపు (శుక్రవారం) పత్రిక వెలువడదు. పునర్దర్శనం శనివారం.



## డిసెంబర్‌లో పుతిన్ భారత్ రాక

- ఇరు దేశాల మధ్య సంబంధాలు బలపడుతున్న తరుణంలో పుతిన్, ప్రధాని మోదీల భేటీ కీలకంగా మారనుంది
- సుంకాల విషయమై న్యూఢిల్లీ, వాషింగ్టన్ మధ్య ఉద్రిక్తతల మధ్య రష్యా అధ్యక్షుడు పుతిన్ భారత్ రానుండటం ప్రాధాన్యతను సంతరించుకుంది
- భారత్– రష్యాలు ఎన్నో ఏళ్లుగా ద్వైపాక్షిక వాణిజ్యం, పెట్టుబడి సంబంధాలు కలిగివున్నాయి.

3

### జనజీవన స్రవంతిలో
## కలవండి

- బాధ్యతల స్వీకరణ అనంతరం మావోయిస్టులకు నూతన డీజీపీ శివధర్‌రెడ్డి పిలుపు
- 17 వేల ఖాళీల భర్తీకి ప్రతిపాదనలు పంపినట్టు వెల్లడి
- పోలీసులకు తెలిసింది ఖాకీ బుక్కేనని వ్యాఖ్య





### కాళేశ్వరం పునరుద్ధరణకు
## డిజైన్లు ఇవ్వండి

- ఆసక్తి వ్యక్తీకరణ కోరిన నీటిపారుదల శాఖ
- డిజైన్లు సీడబ్ల్యూసీ ఆమోదించాల్సి ఉంటుందని వెల్లడి

2



## ఖర్గేకు పేస్‌మేకర్

- హార్ట్ బీట్‌లో వ్యత్యాసం ఉండడంతో అమర్చిన వైద్యులు
- ప్రస్తుతం ఆయన నిలకడగా ఉన్నా ఆరోగ్యం

### మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి కన్నుమూత

సూర్యాపేట

మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి(73) అనారోగ్యంతో బుధవారం రాత్రి కన్నుమూశారు. ఆయన గత కొద్దిరోజులుగా మూత్రపిండాల వ్యాధితో బాధపడుతున్నారు. సూర్యాపేట జిల్లా తుంగతుర్తిలోని - మిగతా2లో






# మురిపించిన 'నైరుతి'

- రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా కురిసిన వర్షాలు
- సీజన్ సగటు వర్షపాతం 74.06 సెంటీమీటర్లు
- నమోదైన సగటు 98.83 సెంటీమీటర్లు
- 33 శాతం అధికంగా కురిసిన వర్షాలు
- ఏడు జిల్లాల్లో అత్యధికం, 16 జిల్లాల్లో అధికం, 8 జిల్లాల్లో సాధారణం
- ప్రస్తుతం వేగంగా నైరుతి ఉపసంహరణ ప్రక్రియ
- ఈ నెల రెండోవారంకల్లా రాష్ట్రం నుంచి నిష్క్రమణ

2



# మురిపించిన 'నైరుతి'

హైదరాబాద్

తెలంగాణకు ఈసారి నైరుతి రుతుపవనాలు సమృద్ధిగా వర్షాలనిచ్చాయి. జోరు వానలతో సీజన్ ప్రారంభమైనప్పటికీ ఆ తర్వాత వారానికి రుతుపవనాలు ముఖం చాటేయడంతో జూన్ నెలంతా తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయి. జూలై మూడోవారం వరకు అదే పరిస్థితి కొనసాగింది. తర్వాత రుతుపవనాలు రాష్ట్రంపై అత్యంత చురుకుగా కదలటంతో మోస్తరు నుంచి భారీ, అతిభారీ, అత్యంత భారీ వర్షాలు కురిశాయి. దీంతో వర్షపాతం గణాంకాలు అమాంతం పైకి ఎగబాకాయి. సీజన్ ముగిసేనాటికి సాధారణాన్ని దాటి అధిక వర్షపాతానికి చేరింది.

**33 శాతం అధిక వర్షపాతం**

జూన్ 1వ తేదీ నుంచి సెప్టెంబర్ 30 వరకు కాలాన్ని నైరుతి సీజన్‌గా పరిగణిస్తారు. రాష్ట్రంలో నైరుతి రుతుపవనాల సీజన్‌లో నాలుగు నెలల్లో 74.06 సెంటీమీటర్ల సగటు వర్షపాతం నమోదు కావాలి. సీజన్ ముగిసే నాటికి ఈసారి 98.83 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. సాధారణ సగటు కంటే 33 శాతం అధికంగా నమోదైంది. గతేడాది నైరుతి సీజన్‌లో 96.26 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు కాగా... ఈ సీజన్‌లో 3 శాతం అధికంగా నమోదైంది.
నైరుతి సీజన్ తొలి రెండు నెలల్లో సాధారణం కంటే తక్కువ వర్షాలే కురిశాయి. ఆ తర్వాత కురిసిన భారీ వర్షాలతో గణాంకాలు భారీగా పెరిగాయి.
రాష్ట్రవ్యాప్తంగా ప్రాజెక్టులన్నీ జలకళను సంతరించుకున్నాయి. 84 శాతం నీటి వనరులతో పూర్తిగా నిండినట్లు నీటిపారుదల శాఖ గణాంకాలు చెబుతున్నాయి.

**రెండోవారంలోగా ఉపసంహరణ**

ప్రస్తుతం దేశవ్యాప్తంగా నైరుతి రుతుపవనాల ఉపసంహరణ ప్రక్రియ కొనసాగుతోంది. ఇప్పటికే ఉత్తురాది రాష్ట్రాల్లోని చాలా ప్రాంతాల నుంచి




ఉపసంహరణ పూర్తయింది. ఈ నెల రెండోవారం నాటికి రాష్ట్రం నుంచి నైరుతి విరమణ పూర్తవుతుందని వాయితావరణ శాఖ అధికారులు చెబుతున్నారు.
విరుమణ సమయంలోనూ వర్షాలు ఆశాజనకంగా ఉండనున్నాయి. సాధారణం కంటే అధికంగా నమోదు కావొచ్చని వాతావరణ శాఖ తెలిపింది. డిసెంబర్ వరకు సాధారణం కంటే కాస్త ఎక్కువగానే వర్షాలు కురుస్తాయని చెబుతోంది.
33 జిల్లాల్లో వానలు సంతృప్తికరంగా కురిశాయి. 7 జిల్లాల్లో అత్యధికం, 16 జిల్లాల్లో అధికం, మరో 8 జిల్లాల్లో సాధారణ వర్షాలు నమోదయ్యాయి. 128 మండలాల్లో అత్యధిక వర్షాలు, 299 మండలాల్లో అధికం, 191 మండలాల్లో సాధారణ వర్షాలు కురిశాయి. 3 మండలాల్లో మాత్రం సాధారణం కంటే 20 శాతం తక్కువ వర్షాలు నమోదయ్యాయి.
అత్యధిక వర్షాలు: మెదక్, యాదాద్రి భువనగిరి, సిద్దిపేట, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, కామారెడ్డి, వనపర్తి
అధిక వర్షాలు: నారాయణపేట, రంగారెడ్డి, హైదరాబాద్, జోగుళాంబ గద్వాల, సంగారెడ్డి, వికారాబాద్, మేడ్చల్%–%మల్కాజిగిరి, ఆదిలాబాద్, వరంగల్, కరీంనగర్, నిర్మల్, ములుగు, కుమురంభీం ఆసిఫాబాద్, సూర్యాపేట, నల్లగొండ, ఖమ్మం.
సాధారణ వర్షాలు: నిజామాబాద్, జనగామ, భద్రాద్రి కొత్తగూడెం, రాజన్న సిరిసిల్ల, జయశంకర్ భూపాలపల్లి, మంచిర్యాల, హనుమకొండ, జగిత్యాల, పెద్దపల్లి

# మాస్టర్ ప్లాన్ రెడీ!

-మొదటిపేజీ తరువాయి

చేయడంతో.. రాష్ట్ర ప్రభుత్వం మూసీ నదీతీర అభివృద్ధి పనులను వేగవంతం చేసింది. ఇందుకోసం ఏర్పాటైన కన్సల్టెన్సీ సంస్థ ఇప్పటికే సమగ్ర మాస్టర్ ప్లాన్ సిద్ధం చేసినట్లు తెలిసింది. తొలి దశలో 20.5 కి.మీ. అభివృద్ధి చేసేందుకు రూ.5,641 కోట్ల వ్యయాన్ని అధికారులు అంచనా వేస్తున్నారు.
ఫేజ్%–%1ను రెండు సబ్ ఫేజ్‌లుగా విభజించిన అధికారులు ఫేజ్%–%1ఏలో హిమాయత్‌సాగర్ టు బాపూఘాట్ వరకు 9.5 కి.మీ, ఫేజ్%–%1బీలో ఉస్మాన్‌సాగర్ టు బాపూఘాట్ వరకు 11 కి.మీ. అభివృద్ధి చేయనున్నారు. ఫేజ్%–%1ఏ కింద రూ.2,500 కోట్లు, ఫేజ్%–%1బీ కింద రూ.3,141 కోట్లు వ్యయమవుతుందని అధికారులు అంచనా వేశారు. అంచనా వ్యయంలో రూ.4,100 కోట్లు ఏడీబీ నుంచి రుణం రూపంలో పొందనుండగా.. మిగతా నిధులను రాష్ట్ర ప్రభుత్వమే సమకూర్చుకోనుంది.

**493 ఎకరాలు అవసరం**

మూసీ తొలి దశ అభివృద్ధి పనుల కోసం ప్రభుత్వానికి 493 ఎకరాల (199.89 హెక్టార్లు) భూమి అవసరమని అధికారులు గుర్తించారు. ఇందులో 340 ఎకరాలు (137.72 హెక్టార్లు) పట్టా భూములు కాగా.. మిగిలిన 153 ఎకరాలు (62.17 హెక్టార్లు) ప్రభుత్వ యాజమాన్యంలో ఉన్నాయి. భూ సేకరణ, పునరావాసం, నాణ్యమైన పరిహారం, పారదర్శకత హక్కు చట్టం (ఆర్ఎఫ్‌సీటీఎల్ఏఆర్ఆర్)%–%2013 కింద భూ సేకరణ చేపట్టనున్నారు. సేకరించే భూమిలో మూసీ చుట్టూ గ్రీన్ బెల్ట్ కోసమే సుమారు 270 ఎకరాలు (109.42 హెక్టార్లు) కేటాయించనున్నారు.

**ఇరువైపులా రిటైనింగ్ వాల్‌లు**

మూసీకి పునరుజ్జీవం కల్పించాలంటే తొలుత ఘన, జల వ్యర్థాలతో నిండిపోయిన నదిని శుభ్రం చేయాలని అధికారులు నిర్ణయించారు. ఈ మేరకు నదిలో 2 మీటర్ల లోతు వరకు వ్యర్థాలు, పూడిక తీయనున్నారు. నదికి ఇరువైపలా రిటైనింగ్ వాల్‌లను నిర్మిస్తారు. ఆ తర్వాత నదిలోకి గోదావరి జలాలను వదులుతారు. ఈ నీళ్లు 24/7 ఉండేలా చూస్తూ గండిపేట నుంచి బాపూఘాట్ వరకు బోటింగ్ సౌకర్యాన్ని కల్పించనున్నారు. నది సరిహద్దుల నుంచి 20 మీటర్ల వెడల్పు వరకు గ్రీన్ బెల్ట్ ఉంటుంది. ఇందులో గ్రీనరీ పెంపకంతో పాటు వాక్ వేలు, సైక్లింగ్ ట్రాక్‌లు, భూగర్భ జలాల రీచార్జ్ కోసం పార్క్‌లు, వర్షపు తోటలు, గ్రీన్‌రూఫ్‌లు, బ్యాటరీతో నడిచే వాహనాలు, ఎలక్ట్రిక్ రిక్షాలు వంటివి ఉంటాయి.

**వరదల నియంత్రణకు ప్రత్యేక వ్యవస్థ**

నదికి ఇరువైపులా 50 మీటర్లు బఫర్ జోన్‌గా అధికారులు నిర్ణయించారు. ఈ ప్రాంతాన్ని కూడా ప్రాజెక్టులో అంతర్భాగంగా అభివృద్ధి చేస్తారు. మరోవైపు మూసీ వరదలను నియంత్రించేందుకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయనున్నారు. బఫర్ జోన్‌లో వరద నియంత్రణ కాల్వలు, నాలాలు, పంపింగ్ స్టేషన్లు, వరద నియంత్రణ గోడలు, వరద పర్యవేక్షణ భవనాలు, వరద నిరోధక డెక్‌ల వంటి పటిష్టమైన మౌలిక సదుపాయాలుంటాయి.

**త్వరలో 'మూసీ ఉద్యోగాల' భర్తీ**

మూసీని సుందరీకరించడంతో పాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కేంద్రంగా అభివృద్ధి చేయనున్నారు. నది పునరుజ్జీవ ప్రాజెక్టు నిర్మాణ దశలో 100 శాశ్వత పోస్టులను ఏర్పాటు చేసి భర్తీ చేయడంతో పాటు తాత్కాలిక ప్రాతిపదికన 3 వేల మంది ఉద్యోగులను నియమించనున్నారు. కార్యాచరణ దశలో 200 శాశ్వత పోస్టులతో పాటు తాత్కాలిక ప్రాతిపదికన మరో 200 పోస్టులు ఏర్పాటు చేసి నియామకాలు జరుపుతారు. మూసీని నైట్ (రాత్రి) ఎకానమీగా, అదనపు ఆదాయాన్ని సమకూర్చే వనరుగా అభివృద్ధి చేయాలని సీఎం నిర్ణయించారు. ఈ మేరకు మూసీ చుట్టూ యాంఫీ థియేటర్లు, షాపింగ్ మాల్స్, ఎంటర్‌టైన్‌మెంట్ పార్క్‌లు, వీధి విక్రేతల దుకాణాలు, కియోస్క్‌లు వంటి వ్యాపార, వాణిజ్య నిర్మాణాలను చేపడతారు. లైట్ అండ్ సౌండ్ షోలు, వాటర్ స్పోర్ట్స్, మేళాలు, సాంస్కృతిక వేదికలు కూడా ఉంటాయి.

# పండుగ వేళా.. పంచాయతీ సిబ్బందికి పస్తులేనా?

నల్లగొండ

పంచాయతీరాజ్ శాఖ పరిధిలో పనిచేసే సిబ్బంది వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 55వేల మంది వేతనాల కోసం విజ్ఞప్తులు చేస్తున్నా ఫలితం దక్కడం లేదు. మండల పరిషత్ కార్యాలయాలు, గ్రామ పంచాయతీల్లో పనిచేసే 1,579 మంది ఇ%–%పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు జూలై నుంచి వేతనాలు లేక ఇబ్బందులు పడుతుండగా, 1,093 మంది ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు (ఓపీఎస్), 52,473 మంది గ్రామాల్లో పనిచేసే మల్టీ పర్పస్ వర్కర్స్‌కు (ఎంపీడబ్ల్యూ) జూలై నుంచి వేతనాలు అందకపోవడంతో నానా ఇబ్బందులు పడుతున్నారు. పండుగ పూట కూడా పస్తులు ఉండాలా అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**వేతనాలు రాక అప్పుల పాలు**

ప్రతి నెలా వేతనాలు అందకపోవడంతో గ్రామ పంచాయతీల పరిధిలో పనిచేసే సిబ్బంది తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పిల్లల స్కూల్ ఫీజులు, ఇంట్లో అవసరాలు, ఏదైనా కొనాలన్నా చేతిలో డబ్బుల్లేక ఇబ్బందులు పడాల్సి వస్తోందని వాపోతున్నారు. ప్రతిసారి అప్పులు చేసేందుకు కూడా ఇబ్బందులు పడుతున్నామని, చివరకు అప్పు కూడా




లభించక, కుటుంబపోషణ భారంగా మారి తీవ్ర మానసిక క్షోభను అనుభవించాల్సి వస్తోందని వాపోతున్నారు.

**ఉద్యోగ భద్రత లేక..గ్రీన్ చానల్‌లో వేతనాలు అందక..**

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ పర్యిధిలో పనిచేసే ఉద్యోగులకు ఉద్యోగ భద్రత ఎలాగూ లేదని వాపోతున్నారు. 10 ఏళ్ల కిందటి నుంచే తాము పనిచేస్తున్నా ఉద్యోగ భద్రత కల్పించడం లేదని చెబుతున్నారు. గ్రామంలో, మండలంలో ఏ కార్యక్రమం చేపట్టినా, ఏ సర్వే చేసినా, ఏ అభివృద్ధి కార్యక్రమానికి సంబంధించిన వివరాలనైనా ఇ%–%పంచాయతీ ఆపరేటర్లే ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది. తమ ఉద్యోగానికి ఫలానా సమయమంటూ లేదని, ఉదయం నుంచి మొదలుకొని రాత్రి వరకు పనిచేస్తున్నా తమను పట్టించుకోవడం లేదని వాపోతున్నారు.
ఓపీఎస్‌లు, ఎంపీడబ్ల్యూలు కూడా తాము ఎంత పనిచేసినా ఉద్యోగ భద్రత లేక మానసిక క్షోభను అనుభవించాల్సి వస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. తమకు గ్రీన్ చానల్‌లో వేతనాలను ప్రతి నెలా ఇస్తామని మంత్రి సీతక్కతో సహా ప్రభుత్వ పెద్దలు హామీ ఇచ్చినా కనీసం దానిని అమలు చేయడం లేదని వాపోతున్నారు.
పండుగ వచ్చి నా పస్తులే ఉండాల్సిన పరిస్థితి నెలకొందని, ఇంట్లో పిల్లలకు కనీసం కొత్త బట్టలు కొనలేని దుస్థితిలో మనుగడ సాగించాల్సి వస్తోందని ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే తమ వేతనాలను విడుదల చేసి ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## జనజీవన స్రవంతిలో కలవండి

హైదరాబాద్

మావోయిస్టులు ఆయుధాలు వదిలి జనజీవన స్రవంతిలో కలవాలని రాష్ట్ర నూతన డీజీపీ శివధర్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం ఆయన హైదరాబాద్‌లో డీజీపీగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ లొంగిపోయే మావోయిస్టులకు ఎలాంటి వేధింపులు ఉండవని, వారిపై ఉన్న కేసుల విషయంలో మానవతా దృక్పథంతో వ్యవహరిస్తామన్నారు. నాలుగైదు నెలలుగా తెలంగాణ పోలీసులు చేస్తున్న ప్రయత్నాల వల్ల కేంద్ర కమిటీ సభ్యురాలు సుజాతక్క సహా అనేక మంది మావోయిస్టులు లొంగిపోయారని చెప్పారు. మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్ ఇటీవల రాసిన లేఖలో ఆయుధాలు వదిలేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించిన విషయాన్ని గుర్తుచేశారు. పోలీసుశాఖలో దాదాపు 17వేల ఖాళీల భర్తీకి ఇప్పటికే ప్రభుత్వానికి ప్రతిపాదనలు వెళ్లాయని, త్వరలోనే దీనిపై సానుకూల నిర్ణయం వెలువడుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పుడు తమ ముందున్న ప్రధాన సవాలు స్థానిక సంస్థల ఎన్నికలని, శాంతియుతంగా పూర్తి చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. కొన్ని రాజకీయ పార్టీలు పింక్ బుక్ సిద్ధం చేస్తున్నామని చెబుతున్నాయని, దీన్ని ఎలా ఎదుర్కొంటారన్న ప్రశ్నకు సమాధానం చెబుతూ తమకు పింక్, రెడ్, వైట్ బుక్కులు తెలియవని, తమకు తెలిసిందల్లా ఖాకీ బుక్కేనని స్పష్టం చేశారు. కార్యక్రమంలో శాంతిభద్రతల అదనపు డీజీ మహేశ్‌భగవత్, హైదరాబాద్ పోలీసు కమిషనర్ సజ్జనార్ తదితరులు పాల్గొన్నారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం శివధర్‌రెడ్డి గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావులను మర్యాదపూర్వకంగా కలిశారు.
విజయ్‌కుమార్ బాధ్యతల స్వీకరణ : రాష్ట్ర నిఘా విభాగాధిపతిగా విజయ్‌కుమార్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. శివధర్‌రెడ్డి డీజీపీగా నియమితులు కావడంతో ఆ స్థానంలో విజయ్‌కుమార్ వచ్చారు.

## మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి కన్నుమూత

-మొదటిపేజీ తరువాయి

ఆయన నివాసంలో ఉంటూ అక్కడే చికిత్స పొందుతున్నారు. తీవ్ర అస్వస్థతకు గురికావడంతో వారం రోజుల క్రితం హైదరాబాద్‌లోని ఏఐజీ ఆసుపత్రికి తరలించగా... అక్కడ చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఈ నెల 4న తుంగతుర్తిలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.
ఖమ్మం జిల్లా పాతలింగాల గ్రామానికి చెందిన రాంరెడ్డి నారాయణరెడ్డి, కమలమ్మ దంపతులకు 1952 సెప్టెంబరు 14న దామోదర్‌రెడ్డి జన్మించారు. ఉమ్మడి నల్గొండ జిల్లాకు శ్రీరామసాగర్ జలాలను తరలించేందుకు విశేష కృషి చేశారు. తుంగతుర్తి నియోజకవర్గం నుంచి 1985 నుంచి 2009 వరకు ఐదుసార్లు పోటీ చేయగా.. నాలుగుసార్లు గెలుపొందారు. ఒక్కసారి మాత్రమే ఓటమి పాలయ్యారు. 1988, 1989లలో కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలిచారు. 1994లో కాంగ్రెస్ టికెట్ రాకపోవడంతో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు. 1999లో కాంగ్రెస్ తరపున పోటీ చేసి... తెదేపా అభ్యర్థి చేతిలో ఓటమి చవిచూశారు. 2004లో తెదేపా అభ్యర్థిపై విజయఢంకా మోగించారు. సూర్యాపేట నియోజకవర్గం నుంచి 2009లో నాటి తెరాస అభ్యర్థిపై గెలుపొంది.. వై.ఎస్. మంత్రివర్గంలో ఐటీశాఖ మంత్రిగా పనిచేశారు. ఆ తర్వాత 2014, 2018, 2023 ఎన్నికల్లో పరాజయం పాలయ్యారు.

**దామోదర్‌రెడ్డి మృతి తీరని లోటు: సీఎం రేవంత్‌రెడ్డి**

మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి మృతిపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. దామోదర్‌రెడ్డి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. దామోదర్‌రెడ్డి మృతిపై పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

## కాళేశ్వరం పునరుద్ధరణకు డిజైన్లు ఇవ్వండి

హైదరాబాద్

కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌ల పునరుద్ధరణకు డిజైన్లతో పాటు సమగ్ర పునరుద్ధరణ ప్రణాళికను అందించడా నికి ప్రతిష్టాత్మక సంస్థల నుంచి ఆసక్తి వ్యక్తీకరణ (ఈఓఐ)ను ఆహ్వానిస్తూ రాష్ట్ర నీటిపారుదల శాఖ బుధవారం ప్రకటన జారీ చేసింది. ఈ బరాజ్‌ల పున రుద్ధరణ విషయంలో నేషనల్ డ్యామ్ సేఫ్టీ ఆథారిటీ (ఎన్డీఎస్ఏ) నిపుణుల కమిటీ చేసిన సిఫారసులకు అనుగుణంగా డిజైన్లు అందించాలని కోరింది. బరాజ్‌ల పటిష్టతపై మదింపు, హైడ్రాలజీ, హైడ్రాలిక్ రివ్యూ, వరదలు/భూకంపాలు వంటి విపత్తులను ఎదుర్కోవడంలో బరాజ్‌లకు ఉన్న సామర్థ్యం మదింపు, గేట్లు/ పియర్లు/ స్టిల్లింగ్ బేసిన్/కటాఫ్ వాల్స్ వంటి బరాజ్‌లలోని కీలక విభాగా లను పటిష్టం చేసేందుకు డిజైన్లు అందించడం వంటి సేవలను అందించాలని పేర్కొంది. ప్రస్తుత డిజైన్లను పునఃసమీక్షించండి: బరాజ్‌ల ప్రస్తుత డిజైన్లతో పాటు ఎన్డీఎస్ఏ నివేదికల్లోని సిఫారసులను పునఃసమీక్షించాలని కోరింది. అవసరమైతే క్షేత్ర స్థాయిలో పర్యటించి జియోటెక్నికల్, జియోఫిజికల్ వంటి పరీక్షలు నిర్వహించాలని సూచించింది. ఈ పరీక్షల ద్వారా బరాజ్‌లలో ఉన్న అన్ని రకాల లోపాలను గుర్తించాలని కోరింది. ఎన్డీఎస్ఏ సిఫారసుల మేరకు మేడిగడ్డ బరాజ్‌లో కుంగిన 7వ బ్లాకును సుస్థిరం చేయడం లేదా సురక్షితంగా తొలగించే అంశంపై అధ్యయనం జరిపి తగిన పరిష్కారాలను సూచించాలని తెలిపింది. ఎంపికైన సంస్థ అందించే డిజైన్లు, డ్రాయింగ్స్‌కు కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) ఆమోదం తెలపాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. ఆసక్తి గల సంస్థ/జాయింట్ వెంచర్ కంపెనీ గత 15 ఏళ్లలో కనీసం ఒకటి రెండు ప్రాజెక్టుల పునరుద్ధరణ కోసం ఇలాంటి పనులు చేసి ఉండాలంటూ అర్హతలను నిర్దేశించింది.

## జూబ్లీహిల్స్ అభ్యర్థిపై నివేదిక ఇవ్వండి

హైదరాబాద్

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలిచే సత్తా ఉన్నవారిపై అధ్యయనం చేసి ముగ్గురు అభ్యర్థుల పేర్లను సూచిస్తూ నివేదిక ఇవ్వాలని ముగ్గురు మంత్రులు, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌కు సీఎం రేవంత్‌రెడ్డి సూచించారని తెలుస్తోంది. బుధవారం ఇద్దరు మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్, మహేశ్‌కుమార్‌గౌడ్ సీఎం నివాసానికి వెళ్లి కలిశారు. ఈ సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కూడా వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం మాట్లాడారని పార్టీ వర్గాలు తెలిపాయి. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించినట్లు తెలుస్తోంది. సామాజిక సమీకరణాలు, క్షేత్రస్థాయిలో బలాబలాలు, ఇతర అంశాలన్నింటినీ పరిశీలించి ఈ ఎన్నికల్లో అభ్యర్థులను గుర్తించి పీసీసీకి నివేదికలు పంపాలని సీఎం స్పష్టం చేశారు. ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు, ఎన్నికల్లో ఇచ్చిన గ్యారంటీ హామీల అమలుకు తీసుకున్న చర్యలను ఇంటింటా ప్రచారం చేయాలని సూచించినట్లు సమాచారం. ఇన్‌ఛార్జి మంత్రులు, ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు వారి వారి జిల్లాల్లో జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల్లో అత్యధికశాతం నెగ్గేలా ఇప్పటి నుంచే కలసికట్టుగా కష్టపడి పనిచేయాలని రేవంత్‌రెడ్డి చెప్పారని నేతలు వివరించారు. ఎక్కడైనా స్థానిక నేతల మధ్య విభేదాలుంటే వెంటనే సీనియర్ నేతలను అక్కడకి పంపి ఇరువర్గాలను సమన్వయపరిచి ఎన్నికల్లో కలిసి పనిచేసేలా చూడాలని పీసీసీ అధ్యక్షుడికి సీఎం సూచించారు. గ్రేటర్ హైదరాబాద్‌లో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు నగర ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పినట్లు సమాచారం. మెట్రో రైలు విస్తరణ పనులు, చెరువులు, కుంటల పరిరక్షణ, మూసీ పునరుజ్జీవం వంటి కార్యక్రమాలు నగరానికి మరింత శోభ తెస్తాయని ఆయన 'ఈనాడు'కు వివరించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలిచే సత్తా ఉన్నవారిపై అధ్యయనం చేయాలని సీఎం సూచించిన మాట వాస్తవమేనని ఆయన ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. గ్రామీణ స్థానిక సంస్థల్లో కొన్ని సామాజిక వర్గాల ప్రజలు లేనిచోట ఆ వర్గాల వారికి సీట్లను రిజర్వు చేసిన అంశంపై ఎన్నికల అధికారులే పరిశీలించి చర్యలు తీసుకుంటారని, ఇందులో ప్రభుత్వ జోక్యం ఏమీ ఉండదని ఆయన వివరించారు. ఏ ఒక్క స్థానాన్ని కూడా ఫలానా వర్గానికి రిజర్వు చేయాలని నేతలు ఎవరూ చెప్పరని, నిబంధనల ప్రకారం జనాభా ప్రాతిపదికన ఎన్నికల అధికారులే నిర్ణయిస్తారని ఆయన స్పష్టం చేశారు.

## డిసెంబర్‌లో పుతిన్ భారత్ రాక

న్యూఢిల్లీ

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ 2025, డిసెంబర్ ఐదారు తేదీలలో భారత్‌కు వచ్చి, ప్రధాని నరేంద్ర మోదీని కలుసుకునే అవకాశం ఉందని సమాచారం. రష్యా చమురు కొనుగోలుపై అమెరికా న్యూఢిల్లీపై శిక్షాత్మక సుంకాలను విధించిన దరిమిలా ఇరు దేశాల మధ్య సంబంధాలు బలపడుతున్న తరుణంలో పుతిన్, ప్రధాని మోదీల భేటీ కీలకంగా మారనుంది. గత ఆగస్టులో జాతీయ భద్రతా సలహాదారు (ఎన్ఎస్ఏ)అజిత్ దోవల్ మాస్కో పర్యటన సందర్భంగా ఈ ఉన్నత స్థాయి పర్యటనను తొలుత ప్రకటించారు. అయితే ఆ సమయంలో తేదీలను ఖరారు చేయలేదు. రష్యా అధ్యక్షుడు ఇటీవల చైనాలో జరిగిన షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) శిఖరాగ్ర సమావేశంలో ప్రధాని మోదీని కలుసుకున్నారు. సుంకాల విషయమై న్యూఢిల్లీ, వాషింగ్టన్ మధ్య ఉద్రిక్తతల మధ్య రష్యా అధ్యక్షుడు పుతిన్ భారత్ రానుండటం ప్రాధాన్యతను సంతరించుకుంది. భారత్– రష్యాలు ఎన్నో ఏళ్లుగా ద్వైపాక్షిక వాణిజ్యం, పెట్టుబడి సంబంధాలు కలిగివున్నాయి. భారత్‌కు ఆయుధ సరఫరాదారులలో రష్యా ముందు వరుసలో ఉంటుంది. అలాగే రష్యన్ చమురును భారీగా దిగుమతి చేసుకుంటున్నదేశాలలో భారత్ ఒకటిగా నిలిచింది. కాగా అధ్యక్షుడు పుతిన్ పర్యటన భారత భౌగోళిక రాజకీయ వ్యూహాలలో కీలకంగా మారనుంది.

## గాజాలో దయనీయస్థితి



ఇంటర్నెట్‌డెస్క్


ఇజ్రాయెల్–హమాస్ మధ్య నలిగిపోతున్న గాజా ప్రజలు అత్యంత దయనీయపరిస్థితులు ఎదుర్కొంటున్నారు. నిలువనీడ లేక తినడానికి తిండి దొరక్క మానవతాసహాయంపై ఆధారపడి బతుకీడ్చుతున్నారు. తమ పిల్లలకింత తిండిపెట్టాలని ఆరాటపడుతూ ఏదైనా ఉపాధి దొరుకుతుందేమోనని చూసే మహిళలకు మాత్రం దారుణ పరిస్థితులు ఎదురవుతున్నాయి. వారు లైంగిక దోపిడీకి గురవుతున్నారని అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఆరుగురు పిల్లల ప్రాణాలు ఎలా నిలబెట్టుకోవాలా అని ఎదురుచూస్తోన్న 38 ఏళ్ల మహిళకు ఎయిడ్ ఏజెన్సీలో ఉపాధి కల్పిస్తానని ఒక వ్యక్తి హామీ ఇచ్చాడు. అందుకు బదులుగా అతడు తనను ఖాళీగా ఉన్న ఒక ఇంటికి తీసుకెళ్లాడని ఆమె మీడియాకు వెల్లడించింది. “అక్కడి నుంచి ఎప్పుడు బయటపడతానా అని అనుకున్నాను. తర్వాత అతడు 30 డాలర్లకు సమానమైన నగదు ఇచ్చాడు. కానీ ఎలాంటి ఉపాధి మాత్రం దొరకలేదు” అని వాపోయింది. ఇలా ఆరుగురు మహిళలు తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఆహారం, డబ్బు, ఉపాధి పేరిట వారు తమను లొంగదీసుకున్నారని చెప్పారు. కొంతమంది పెళ్లిపేరిట మాయమాటలు చెప్పారన్నారు కల్లోలిత ప్రాంతాల్లో మహిళలు ఇలాంటి దుర్భరపరిస్థితులు ఎదుర్కోవడం కొత్తేంకాదని మానవతా సహాయం అందించే బృందాలు, మానవహక్కుల కార్యకర్తలు పేర్కొన్నారు. ఇలాంటి మానవతా సంక్షోభాలు ప్రజలను దుర్బలంగా మారుస్తాయని, వాటి పర్యవసానాల్లో లైంగిక హింస పెరగడం ఒకటని హ్యూమన్ రైట్స్ వాచ్ ప్రతినిధి హీథర్ బార్ ఆందోళన వ్యక్తంచేశారు. ఇక గాజా మహిళలు, బాలికల దయనీయ పరిస్థితిని వెల్లడించడానికి మాటలు కూడా రావడంలేదని విచారం వ్యక్తంచేశారు. సహాయం పొందేందుకు లైంగిక దోపిడీ గురైన మహిళలకు తాము చికిత్స అందించినట్లు పాలస్తీనాకు చెందిన సైకాలజిస్టులు వెల్లడించారు. వారిలో కొందరు గర్భం దాల్చారని చెప్పారు. ఇలాంటి ఘటనల గురించి తమకు తెలుసని ఐరాస సంస్థలలో కలిసి పనిచేస్తోన్న మానవ హక్కుల సంస్థలు అంగీకరించడం గమనార్హం.

## మల్లికార్జున ఖర్గేకు పేస్‌మేకర్

బెంగళూరు

ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్వల్ప అస్వస్థతకు గురై ఆస్పత్రిలో చేరారు. మంగళవారం సదాశివనగర్‌లోని నివాసంలో ఉండగా ఆయనకు శ్వాసకోశ సమస్య తలెత్తడంతో కుటుంబ సభ్యులు వెంటనే బెంగళూరులోని ఎంఎస్ రామయ్య ఆస్పత్రికి తరలించారు. హార్ట్ బీట్‌లో వ్యత్యాసం ఉండడంతో వైద్యులు బుధవారం ఆయనకు పేస్‌మేకర్ అమర్చినట్టు ఖర్గే కుమారుడు, కర్ణాటక మంత్రి ప్రియాంక్ ఖర్గే వెల్లడించారు. ‘వయో సంబంధిత సమస్యలు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కారణంగా ఖర్గే ఆస్పత్రిలో చేరారు. హృదయ స్పందనలో తేడా ఉండడంతో దాన్ని సరిచేసేందుకు వైద్యులు ఆయన గుండెకు పేస్‌మేకర్ అమర్చారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉంది. ఒకరోజు విశ్రాంతి అవసరమని డాక్టర్లు సూచించారు’ అని పేర్కొంటూ ప్రియాంక్ ఎక్స్‌లో ట్వీట్ చేశారు. సీఎం సిద్దరామయ్య బుధవారం ఆస్పత్రికి వెళ్లి ఖర్గేను పరామర్శించారు. అనంతరం సీఎం మీడియాతో మాట్లాడుతూ.. ఖర్గే ఆరోగ్యంగా ఉన్నారని, గురువారం డిశ్చార్జ్ అవుతారని చెప్పారు.

## సీఎం మార్పుపై సిద్ధరామయ్య కీలక వ్యాఖ్యలు




‘సీఎం మార్పు’ అంశంపై కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కిలక వ్యాఖ్యలు చేశారు. పూర్తి ఐదేళ్ల పదవీ కాలానికి తానే సీఎంగా ఉంటానని.. వచ్చే ఏడాది మైసూర్‌లో దసరాకీ తానే పూజ చేస్తానంటూ నొక్కి చెప్పారు. కర్ణాటకలో నాయకత్వ మార్పుపై జరుగుతున్న ఊహాగానాలపై మాట్లాడుతూ.. “నేను రెండోసారి ముఖ్యమంత్రిని కాలేనని చాలామంది జోస్యం చెప్పారు, కానీ నేను అయ్యాను. నా కారుపై కాకి వాలడం దుశ్శకునం అని.. నేను సీఎం కొనసాగలేనని చాలామంది అన్నారు. నేను బడ్జెట్ కూడా ప్రవేశపెట్టలేనన్నారు.. కానీ ఏం జరిగింది” అంటూ చెప్పుకొచ్చారు. కాగా, గత కొంతకాలంగా కర్ణాటకలో ‘సీఎం మార్పు’పై గందరగోళం కొనసాగుతన్న సంగతి తెలిసిందే.. తాజాగా డిప్యూటీ సీఎం శివకుమార్ దీనిపై స్పందిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. దీనికి కాలమే సమాధానం చెబుతుందని అన్నారాయన. ప్రపంచంలో ఏ మనిషైనా ఆశతోనే బతుకుతారని... ఆ ఆశే లేకుంటే జీవితమే లేదు. మీరడిగిన ప్రశ్నకు నేను కాదు.. కేవలం కాలమే దీనికి సమాధానం చెబుతుంది అని అన్నారాయన. సీఎం పదవి నిర్ణయం పార్టీ హై కమాండ్‌దేనని డీకే మరోసారి కుండబద్దలు కొట్టారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం 2023 మే 20న అధికారంలోకి వచ్చింది. ఈ నవంబర్‌కు రెండున్నర సంవత్సరాలు పూర్తవుతాయి. రెండున్నరేళ్ల అనంతరం ముఖ్యమంత్రి పీఠం మార్పు ఉంటుందని కాంగ్రెస్ అధికారంలో వచ్చినప్పటి నుంచి ప్రచారం జరుగుతోంది.

# చొరబాటుదారులతో జాగ్రత్త

-మొదటిపేజీ తరువాయి

సంస్థ తన చరిత్రలో పలు దాడులకు గురయినప్పటికీ, దేశానికి ఎన్నడూ అపకారం తలపెట్టలేదని తెలిపారు. దేశమే ప్రథమం అనే భావనతో ఆర్ఎస్ఎస్ పని చేస్తోందని, పేదల జీవితాలను మార్చేందుకు కృషిచేసిందని కొనియాడారు. “దేశ ప్రజల్లో సామరస్య భావనను వ్యాప్తిచేయడం లక్ష్యంగా దేశమంతా ఆర్ఎస్ఎస్ విస్తరించి పనిచేస్తోంది. సమాజంలోని కుల,మత, జాతి బేధాలను నిర్మూలించడం ద్వారా ఈ లక్ష్యాన్ని చేరుకునేందుకు కార్యక్రమాలను చేపడుతోంది. సమ్మిళిత సమాజ సాధన ఈ సంస్థ ఆశయం” అని మోదీ వివరించారు. దేశం పట్ల అపార ప్రేమను కలిగిన ఆర్ఎస్ఎస్ బ్రిటిషర్ల అకృత్యాలకు వ్యతిరేకంగా పోరాడిందని తెలిపారు. “జాతీయోద్యమ కార్యకర్తలకు సంఘ్ వలంటీర్లు ఆశ్రయమిచ్చారు. స్వయంగా ఆ సంస్థ నాయకులు కూడా జైలుపాలయ్యారు. సంస్థ స్ఫూర్తిని అణచివేయడానికి పలు ప్రయత్నాలు జరిగాయి. అబాంఢాలు వేస్తూ తప్పుడు కేసులు నమోదయ్యాయి. అయినా, ఆర్ఎస్ఎస్ ఈ దేశానికి అపకారం తలపెట్టలేదు. మంచి, చెడు.. రెండూ ఉండే సమాజంలో తననుతాను భాగం చేసుకుని పనిచేస్తోంది” అని మోదీ వివరించారు. ‘ఆర్ఎస్ఎస్ చీఫ్ మాధవ్ గోల్వాల్కర్‌పై తప్పుడు కేసు పెట్టి జైలుకు పంపారు. జైలు నుంచి బయటకు వచ్చిన ఆయన ప్రశాంత చిత్తంతో ఒక మాట అన్నారు. ‘కొన్నిసార్లు మన నాలుక పంటి కింద పడి బాధిస్తుంది. అందుకని పళ్లను మనం పీకేసుకోం’ అని సెలవిచ్చారు” అని తెలిపారు. ఎమర్జెన్సీ రోజులను మోదీ గుర్తుచేసుకుంటూ.. ప్రజాస్వామ్యం, రాజ్యాంగ వ్యవస్థల పట్ల ఉన్న తిరుగులేని విశ్వాసమే ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా ఆర్ఎసఎసను పోరాడేలా చేసిందని




తెలిపారు. కాగా, సంఘ్ శతాబ్ది వేడుకల సందర్భంగా రూ.వంద నాణెం, స్టాంప్‌ను ప్రధాని ఆవిష్కరించారు. నాణెం ఒకవైపు జాతీయచిహ్నం, రెండో వైపు భరతమాత చిత్రం ఉన్నాయి. నాణెంపై భరతమాత చిత్రం ముద్రించడం దేశ చరిత్రలో ఇదే తొలిసారి అని మోదీ తెలిపారు.

### ‘పంద్రాగస్టు’ ప్రసంగాన్ని గుర్తు తెస్తూ

ప్రధాని వ్యాఖ్యలు ‘ఆగస్టు 15’ ప్రసంగాన్ని గుర్తుకు తెచ్చాయి. ఈ సందర్భంగా ‘డెమోగ్రాఫికల్ మిషన్’ను ప్రకటించారు. ఇప్పుడు ఆర్ఎస్ఎస్ వేదికపైనా అదే చెప్పారు. బెంగాల్ అసెంబ్లీకి వచ్చే ఏడాది ఎన్నికలు జరగనున్నాయి. తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి, సీఎం మమతాబెనర్జీ ఓటు రాజకీయాలు చేస్తున్నారని అప్పట్లో మోదీ దుయ్యబట్టారు. ఇందులోభాగంగానే ముస్లిం ప్రాబల్యం కలిగిన బంగ్లాదేశ్‌కు చెందిన చొరబాటుదారులను బలపరుస్తున్నారని ఆయన మండిపడ్డారు. మోదీ వ్యాఖ్యలను ఆనాడు అంతే దీటుగా తృణమూల్ కాంగ్రెస్ తిప్పికొట్టే ప్రయత్నం చేసింది. సరిహద్దు భద్రత కేంద్ర పరిధిపలోని అంశమని, అందులో ఉత్పన్నమయ్యే సమస్యలను కేంద్రమే పరిష్కరించాల్సి ఉంటుందని ఆనాడు మమతాబెనర్జీ స్పష్టం చేశారు.

# లోకల్ బ్రాండ్స్‌కు సై!

**స్థానిక బ్రాండ్స్ నుంచే నిజాయితీగా సమాచారం**

**మహిళలు నడిపే వ్యాపారాలకు యూత్ మద్దతు**

**సహజ పదార్థాలతో తయారైన వాటివైపే మొగ్గు**

**ఆఫ్‌లైన్ షాపింగ్‌కు దక్షిణ భారత కస్టమర్ల ఆసక్తి**

ఒక్కో ప్రాంతం, తరం, స్త్రీ, పురుషులను బట్టి కొనుగోలు తీరుతెన్నులు మారుతున్నాయి. మహిళల నేతృత్వంలోని బ్రాండ్స్‌కు ఉత్తర భారతంలో ఆదరణ ఎక్కువ. దక్షిణాది కస్టమర్లు సంప్రదాయానికి పెద్దపీట వేస్తున్నారు. అంతేకాదు ఆఫ్‌లైన్ షాపింగ్‌కు మొగ్గుచూపుతున్నారు.

భారతీయ వినియోగదారుల కొనుగోలు తీరును, ప్రవర్తనను అర్థం చేసుకోవడానికి.. అంతర్జాతీయ మార్కెట్ పరిశోధన సంస్థ ‘యూగోవ్’ సహకారంతో 18 రాష్ట్రాల్లోని 5,000 మంది వినియోగదారులతో వెంచర్ క్యాపిటల్ సంస్థ ‘రుకమ్ క్యాపిటల్’ నిర్వహించిన ఆన్ లైన్ సర్వేలో అనేక ఆసక్తికర అంశాలు వెల్లడయ్యాయి.

**ప్రాంతం బట్టి ప్రాధాన్యతలు**

పశ్చిమ భారతం: స్వదేశీ బ్రాండ్స్ అంటే మక్కువ. పండుగ సమయంలో కార్డ్ ఆధారిత చెల్లింపులు అధికం. ఏఐ/వర్చువల్ ట్రై%–%ఆన్స్ ప్రయత్నించడం అంటే విపరీతమైన ఆసక్తి. సంస్కృతి, స్థానిక ఉత్పత్తులు, పర్యావరణ అనుకూల ఉత్పత్తులను ఇష్టపడుతున్నారు.

తూర్పు భారతం: పర్యావరణ అనుకూల, మన్నికగల ఉత్పత్తులకు మొగ్గు చూపుతారు. కూపన్స్, సేల్ డేస్, బహుమతులను కోరుకునే కస్టమర్లు. సాంస్కృతిక విలువలు, ప్రత్యేకత కలిగిన ఉత్పత్తులను ఇష్టపడతారు.

ఉత్తర భారతం: మహిళల నేతృత్వంలోని బ్రాండ్సుకు ఆదరణ ఎక్కువ. కంపెనీలతో భావోద్వేగ బంధం ఉంది.. ఇన్ ఫ్లుయెన్సర్ల ప్రభావం అధికం. ప్రకటనలను ఇట్టే గ్రహిస్తారు.

దక్షిణ భారతం: సంప్రదాయానికి పెద్దపీట వేస్తారు. దుకాణాలకు వెళ్లి షాపింగ్ చేయడానికి ప్రాధాన్యత ఇస్తారు. ఉత్పత్తులపట్ల వ్యామోహంతోనే కొనుగోళ్లు అధికం. సెలబ్రిటీలు చేశారు కదా అని ఆ ప్రకటనల ఆధారంగా కొనుగోళ్లు చేయడం తక్కువ. అత్యధిక శాతం మంది పర్యావరణ అనుకూలమైన ఉత్పత్తులు కొనుగోలు చేస్తున్నారు.

**ఆరోగ్యమే మహాభాగ్యం**

‘ ఆరోగ్యం, సంరక్షణ విభాగంలో పూర్తిగా సహజ పదార్థాలతో తయారు చేసిన ఉత్పత్తులను అందించే బ్రాండ్సనే ఇష్టపడతామని 100% మంది చెప్పడం విశేషం. పర్యావరణ అనుకూల ఉత్పత్తులకే ప్రాధాన్యత అని 76% మంది స్పష్టం చేశారు.



‘ 50% కంటే ఎక్కువ మంది.. పండుగల సమయంలో ఆరోగ్యకరమైన స్నాక్స్ కొనాలని భావిస్తున్నారు. 40% మంది చక్కెర రహిత ప్రత్యామ్నాయాలను ఎంచుకున్నారు.

‘ ప్రథమ శ్రేణి నగరాల్లోని వినియోగదారుల్లో 57% మంది ఆరోగ్యకరమైన స్నాక్స్, 41% మంది చక్కెర రహిత స్వీట్లను ఎంచుకున్నారు. తృతీయ శ్రేణి నగరవాసుల్లో 65% మంది సంప్రదాయ స్వీట్లను తింటామని తెలిపారు.

**మహిళలను ప్రోత్సహించేలా..**

‘ 58% మంది స్థానిక/స్వదేశీ బ్రాండ్సను ఇష్టపడుతున్నారు.

‘ కార్పొరేట్ సామాజిక బాధ్యత పట్ల నిబద్ధత ఉండే, అధిక వ్యయం చేసే కంపెనీల ఉత్పత్తులు కొనేందుకు 56% మంది ఆసక్తి చూపారు.

‘ కొత్త స్టార్టప్స్‌ను ప్రోత్సహించేందుకు చాలామంది ముందుకు వచ్చారు. వారి నుంచి ఉత్పత్తులు కొనేందుకు తాము సిద్ధమని 43% మంది వెల్లడించారు.

‘ మహిళలు నడిపే వ్యాపారాల నుంచి మాత్రమే షాపింగ్ చేస్తామని 68% మంది మిలీనియల్స్, జెన్%–%జీ తరం వాళ్లు చెప్పడం విశేషం.

‘ 14% మంది 20%–%30% అధిక ధర చెల్లించడానికి సిద్ధం.

‘ పండుగ షాపింగ్ విషయానికి వస్తే ప్రథమ శ్రేణి నగరాల్లో స్వదేశీ బ్రాండ్స్ వైపు 61% మొగ్గు చూపుతున్నారు.

‘ స్థానిక బ్రాండ్లు రోజువారీ సమస్యలకు వినూత్న పరిష్కారాలను అందిస్తున్నాయి. నిజాయితీగా ఈ కంపెనీలిచ్చే ప్రామాణిక సమాచారాన్ని అభినందిస్తున్నట్లు 76% మంది తెలిపారు.

‘ ఇతర దేశాల్లో లేదా సంస్కృతిలో ప్రసిద్ధి చెందిన ఉత్పత్తులను విక్రయించే బ్రాండ్స్ నుంచి కొనుగోలు చేసినట్టు 59% మంది చెప్పారు.

వీటి ఆధారంగా.. బ్రాండ్ ఎంపిక, కొనుగోలును ఏయే అంశాలు ప్రభావితం చేస్తున్నాయంటే..

48% ఈ%–%కామర్స్ పోర్టల్స్‌లో సేల్ డేస్
47% ఫెస్టివ్ సేల్ / ఎండ్ ఆఫ్ సీజన్ సేల్
47% ఆఫర్లు, డిస్కౌంట్లకు గూగు ల్/ఆన్ లైన్ లో సెర్చ్
42% బ్రాండ్ వెబ్‌సైట్లలో ఆఫర్లు

**అందుకే కొనడంలేదు**

బ్రాండ్ ఉత్పాదన కొనుగోలుకు నిరోధకాలు
కాలక్రమేణా ఉత్పత్తి నాణ్యత మారుతోంది 29%
తక్కువ ధరకు ఇలాంటి ఉత్పత్తి దొరికింది 28%
కస్టమర్ కేర్ నుంచి కరువైన ప్రతిస్పందన 26%
షిప్పింగ్ ఆలస్యం / అధిక చార్జీలు 25%
ఈ బ్రాండ్ ఉత్పత్తులు ఆరోగ్యానికి మంచివి కావు 25%

## రక్షణరంగం అభివృద్ధికి వినూత్న వ్యవస్థ

భారత రక్షణరంగంలో పరిశోధనను, అభివృద్ధిని బలోపేతం చేయడానికి వినూత్న వ్యవస్థను వృద్ధిచేస్తామని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. ‘డిఫెన్స్ అకౌంట్స్ డిపార్ట్‌మెంట్ 278వ ఆవిర్భావ దినోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత యుద్ధాల్లో ఆధునిక సాంకేతికత బాగా పెరిగిందని, ఇది మనకు ఆందోళన కలిగించే విషయమని వ్యాఖ్యానించారు. కొత్తగా వస్తున్న సాంకేతికతలు ఏళ్లుగా జరిగిన పరిశోధన, అభివృద్ధి ఆధారంగా రూపొందించినవని రాజ్‌నాథ్ చెప్పారు. ఆ సాంకేతికతలను మనం కూడా అందిపుచ్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మన చుట్టూ ఉన్న పరిస్థితులు మారిపోతున్నాయని, భద్రతా అవసరాలు పెరిగిపోయాయని వ్యాఖ్యానించారు. అందుకే రక్షణ బడ్జెట్ కూడా ఏటా పెరుగుతుందని అన్నారు. బడ్జెట్ పెరుగుదలతో దాన్ని తెలివిగా ఉపయోగించాల్సిన బాధ్యత రెట్టింపు అయ్యిందన్నారు. రక్షణరంగంలో సాంకేతిక అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రక్షణ మంత్రి చెప్పారు. మన సాంకేతిక వ్యవస్థను అభివృద్ధి చేసేందుకు నిధులు పెంచుతున్నట్లు తెలిపారు.

## మావోయిస్టుల కుట్ర భగ్నం

### భారీగా పేలుడు పదార్థాలు స్వాధీనం

**బీజాపూర్:** ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో భద్రతా దళాలు మావోయిస్టుల కుట్రను భగ్నం చేయడంలో విజయం సాధించాయి. పామెడ్ ప్రాంతంలోని కొరగుట్ట అడవుల్లో కోబ్రా 208 బెటాలియన్ ఇటీవలి కాలంలో ముమ్మరంగా మావోయిస్టుల కోసం గాలిస్తోంది. ఈ నేపథ్యంలో మావోయిస్టులు పెద్ద మొత్తంలో దాచిపెట్టిన పేలుడు పదార్థాలను, రోజువారీ ఉపయోగించే వస్తువుల డంప్‌ను బెటాలియన్ స్వాధీనం చేసుకుంది. ఈ పేలుడు పదార్థాలను కోబ్రా 208 బెటాలియన్ కాంచల్ గ్రామ అడవుల్లోని ఒక గొయ్యిలో కనుగొంది. ఈ పేలుడు పదార్థాలను మావోయిస్టులు ఏదో భారీ కుట్ర కోసం సేకరించారని భద్రతా దళాలు భావిస్తున్నాయి. కోబ్రా 208 బెటాలియన్ సకాలంలో అప్రమత్తం కావడంతో మావోయిస్టుల కుట్ర విఫలమయ్యిందని ‘హరిభూమి’ తన కథనంలో పేర్కొంది.

# సంపాదకీయం

## గాంధేయ భావజాలానికి ప్రతిరూపం

అక్టోబర్ 2 మహాత్మా గాంధీ జయంతి సందర్భం దేశ ప్రజలకు స్వాతంత్ర్య స్ఫూర్తిని, సత్యం–అహింస సిద్ధాంతాలను మాత్రమే కాదు, మానవతా దృక్పథాన్ని కూడా గుర్తు చేస్తుంది. అదే సందర్భంలో దేశవ్యాప్తంగా జైళ్లలో ఖైదీల సంక్షేమ దినోత్సవం నిర్వహించడం విశేషం. గాంధీజీ జీవితం జైలు అనుభవాలతో ముడిపడి ఉంది. స్వాతంత్ర్య పోరాటంలో ఆయన ఎన్నో సార్లు నిర్బంధించ బడ్డారు. అయితే ఆయన దృష్టిలో జైలు శిక్ష కేవలం శిక్ష మాత్రమే కాదు, ఆత్మ పరిశీలనకు, నైతిక సవరింపులకు, సమాజాన్ని అర్థం చేసుకోవడానికి ఒక పాఠశాల. ఖైదీల పట్ల ద్వేషం చూపకుండా మానవతా విలువలతో వ్యవహరించడం సమాజాన్ని ఆరోగ్యవంతం చేస్తుందని ఆయన నమ్మారు. ఈ ఆలోచనలే నేటి ఖైదీల సంక్షేమ దినోత్సవానికి మూల ప్రేరణ. ప్రస్తుతం భారత దేశంలో సెంట్రల్ జైళ్లు, జిల్లా జైళ్లు, సబ్ జైళ్లు, ప్రత్యేక నిర్బంధ కేంద్రాలు కలిపి 1,300 పైగా జైలు సంస్థలు ఉన్నాయి. 2023 నాటి జైలు గణాంకాల ప్రకారం దేశంలో 5,54,000 మందికి పైగా ఖైదీలు ఉన్నారు. వీరిలో సుమారు 77 శాతం మంది ఇంకా తీర్పు వెలువడని అండర్ ట్రయల్స్ వర్గానికి చెందినవారే. అంటే వారు నేరం రుజువు కాకముందే దీర్ఘకాల నిర్బంధంలో ఉండి పోతున్నారు. జైళ్ల సామర్థ్యం సుమారు 4.5 లక్షల వరకు మాత్రమే ఉన్నందున ఆక్రమణ రేటు 120 శాతానికి పైగా ఉంది. దీని వలన మౌలిక సౌకర్యాల లోపం, ఆరోగ్య సమస్యలు, ఆహార లోపాలు, మానసిక ఒత్తిడి వంటి ఇబ్బందులు పెరుగుతున్నాయి. ఈ వాస్తవికతలో ఖైదీల సంక్షేమం, సవరింపులు, పునరావాసం మరింత అత్యవసరంగా మారాయి. అక్టోబర్ 2న జైళ్లలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఖైదీలకు ఆరోగ్య శిబిరాలు, కంటి పరీక్షలు, రక్తదాన కార్యక్రమాలు, మానసిక వైద్య సలహాలు అందిస్తారు. వృత్తి శిక్షణా కేంద్రాల్లో కొత్త కోర్సులు ప్రారంభించి, కొన్నిచోట్ల కంప్యూటర్ శిక్షణ, కుట్టు, చెక్కపని, ముద్రణల వంటి ఉపాధి అవకాశాలకు ఉపయోగపడే శిక్షణ ఇస్తారు. ఖైదీలు సృజనాత్మకతను ప్రదర్శించే హస్తకళల ప్రదర్శనలు, క్రీడా పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహిస్తారు. కుటుంబ సభ్యులను కలిసే అవకాశం ఇవ్వడం వల్ల మానసిక ఉపశమనం లభిస్తుంది. కొన్నిచోట్ల ప్రత్యేక భోజన ఏర్పాట్లు, నూతన దుస్తులు పంపిణీ కూడా చేస్తారు. ఇవన్నీ ఖైదీల మనసుల్లో ఆశాజ్యోతి వెలిగించే ప్రయత్నాలుగా నిలుస్తాయి. జైలు వ్యవస్థలో ఉన్న ప్రధాన సమస్యలు అధిక జనసాంద్రత, తీర్పు ఆలస్యం, మానసిక ఆరోగ్య సేవల లోపం, సామాజిక అవమానం. ఈ సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం రూపొందించిన %వీశీనవశ్రీ ఱాతీఱంశీఅ మీఱఅఱబుశ్రీ% (2016) ఒక మార్గదర్శకంగా ఉంది. ఇందులో ఖైదీల హక్కులు, మౌలిక సదుపాయాలు, పునరావాస విధానాలపై దృష్టి పెట్టబడింది. అయినప్పటికీ అమలు విషయంలో రాష్ట్రాల మధ్య తేడాలు కనిపిస్తున్నాయి. తిహార్ జైలు వంటి కొన్ని కేంద్రాలు పునరావాస కార్యక్రమాల్లో ముందంజలో ఉన్నాయి. అక్కడ గాంధీయ అధ్యయన కేంద్రం, వృత్తి శిక్షణా విభాగాలు, పుస్తక పఠనశాలలు ఏర్పాటు చేయబడ్డాయి. కొందరు ఖైదీలు అక్కడి నుంచి డిగ్రీలు, డిప్లొమాలు పూర్తి చేసి సమాజంలో తిరిగి స్థిరపడు తున్నారు. ప్రైవేటు సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు కూడా ఈ పనిలో భాగస్వామ్యం అవుతూ ఖైదీల పునరావాసానికి తోడ్పడుతున్నాయి. ఖైదీల సంక్షేమ దినోత్సవం ఒక రోజుకు పరిమితమయ్యే ఉత్సవం కాదు. ఇది సమాజానికి గుర్తు చేసే నినాదయిఖైదీ కూడా మానవుడే, అతనికి సవరించు కోవడానికి, తిరిగి సమాజంలో నిలబడడానికి హక్కు ఉంది. వేగవంతమైన న్యాయ సేవలు, చిన్న నేరాలకు సులభతరమైన బెయిల్ విధానం, మానసిక ఆరోగ్య సహాయం, వృత్తిపరమైన శిక్షణా అవకాశాలు, విడుదల అనంతరం ఉపాధి భరోసా ఇవన్నీ ఖైదీకి తిరిగి జీవనోపాధి కల్పించగల మార్గాలు. మహాత్మాగాంధీ చూపించిన సత్యం, అహింస, క్షమ అనే విలువలే ఖైదీల సంక్షేమ దినోత్సవానికి ఆత్మ. శిక్ష అనేది ప్రతీకార పద్ధతి కాక పునరుద్ధరణ సాధనం కావాలి. జైలు ఒక శిక్షా స్థలమే కాదు, జీవన పాఠశాల కావాలి. ఖైదీ సమాజంలో తిరిగి సత్పౌరుడిగా నిలబడేలా చేయడం ప్రభుత్వ, న్యాయ వ్యవస్థ, సమాజం అంతా కలసి భుజానికెత్తు కోవలసిన బాధ్యత. అక్టోబర్ 2న జరుపుకునే ఖైదీల సంక్షేమ దినోత్సవం ఈ మార్గంలో మానవత్వపు కాంతి దీపంలా నిలుస్తుంది.

# జీవవైవిధ్య పరిరక్షణలో వన్యప్రాణులు

పాతరాతి యుగం నుంచి నేటి వరకు కూడా ప్రపంచ మానవాళి ఆహారం, ఔషధాలు, గృహనిర్మాణం, ఇంధనం, వస్త్రాల కోసం వనాలపై లేదా అటవీ వృక్ష జంతుజాలాలపై ఆధారపడి ఉంటున్నాడు. ప్రకృతి సహజ అందాల విందులు ఆరబోస్తున్న అటవీ సంపద పర్యావరణ వ్యవస్థను కాపాడడం జరుగుతున్నప్పటికీ మానవ తప్పిదాలతో వన్యప్రాణుల సంఖ్య తగ్గడం, జీవ వైవిధ్యానికి విఘాతం కలగడం జరుగుతున్నది. అన్ని రకాల వృక్ష జంతు జాతులతో మనిషి కలిసి స్నేహంగా జీవితాలను గడపని యెడల రాబోయే తరాలు భారీ మూల్యం చెల్లించాల్సి వస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వన్యప్రాణుల సమతుల్యత దెబ్బతినకుండా వాటిని రక్షించుకుంటూ, జీవవైవిధ్యానికి పట్టం కట్టవలసిన సమయం ఆసన్నమైనది. భూమిపై సహజంగా జీవితాలను గడుపుతున్న అనేక రకాల జీవరాసులను పరిరక్షించుకోనిఎడల పలు జాతులు అంతరించే ప్రమాదంతో పాటు మానవ ఉనికి కూడా ప్రశ్నార్థకంగా మారుతుందని అందరం తెలుసుకోవాలి. మన పిల్లలకు అపార సంపదలను సంపాదించిపెట్టినప్పటికీ తాగడానికి చుక్క శుద్ధ నీరు, పోల్చడానికి పరిశుద్ధ గాలి లేనపుడు మనిషి వద్ద ఎన్ని ఉన్నా నిరర్ధకమే అవుతాయని తెలుసుకోవాలి. పర్యావరణ వ్యవస్థను కాపాడడం, జీవ వైవిధ్యాలను సంరక్షించడం, సహజ ప్రక్రియలను నియంత్రించడం, మానవ జాతికి కనీస అవసరాలు తీర్చడం, సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను చేరడానికి వన్యప్రాణులు అమూల్య సేవలను అందిస్తున్నాయి. మనిషి అడక ముందే కూడు, గూడ, గుడ్డను ఇస్తున్న వన్యప్రాణుల పరిరక్షణ అవసరాలను ప్రజల్లో ఏకరువు పెట్టడానికి, హెచ్చరికలు చేయడానికి ప్రతి ఏట 02 –08 అక్టోబర్ "జాతీయ వన్యప్రాణి వారోత్సవాలు" లేదా నేషనల్ వైల్డ్‌లైఫ్ వీక్" నిర్వహించడం జరుగుతున్నది. అడవుల్లో దాదాపు 60,000 వృక్ష జాతులు, 80 శాంతం ఉభయచర జాతులు, 75 శాతం పక్షి జాతులు ప్రపంచవ్యాప్త 1.6 మిలియన్ల ప్రజలకు నేరుగా నిత్యావసరాలను తీర్చుతున్నాయి. నేటి జీవజాతుల్లో దాదాపు ఒక్క మిలియన్ వరకు అంతరించే అంచున ఉన్నాయని భయంకర వాస్తవమే నిజమైతే మానవ శాంతియుత జీవనం బుగ్గిపాలు కావడం తప్పనిసరి. భూమిని, భూగ్రహంపై సహజంగా జీవిస్తున్న జీవరాశులను కాపాడకపోవడం మన కనీస కర్తవ్యం అని



తెలుపులతో పాటు జీవవైవిధ్య పరిరక్షణకు అవసర నిధులు కూడా సహకరించడం ప్రధాన అంశమని ఐరాస పేర్కొంటున్నది. ప్రపంచ సగం జిడిపీ ప్రకృతి సంపద మీదనే ఆధారపడి ఉంటున్నది. జీవవైవిధ్య పరిరక్షణకు లేవదా పునర్నిర్మాణానికి ప్రతి ఏట 143 బిలియన్ల డాలర్ల నిధులను ప్రపంచ దేశాలు అందిస్తున్నాయని, ఈ సత్కార్య నిర్వహణకు 824 బిలియన్ డాలర్లు అవసరం అవుతాయని, కనీసం ఏడాదికి 500 బిలియన్ డాలర్లు అయినా ప్రపంచ దేశాలు వెచ్చించాలని ఐరాస ప్రధాన కార్యదర్శి పేర్కొనడం విశేషం. భారతీయ "డిపార్ట్‌మెంట్ ఆఫ్ మ్యూజియమ్స్ అండ్ జూస్" అనే సంస్థ జాతీయ స్థాయిలో వన్యప్రాణుల పరిరక్షణ కార్యాలు పటిష్ట పథకాలతో నడవాలి. భారత ప్రజలు, భూగోళం పరిరక్షణకు పెట్టుబడులు పెట్టడానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలి. దేశ జనాభా ఆయురారోగ్యాలకు జీవవైవిధ్యంతో పాటు పర్యావరణ వ్యవస్థల సమతుల్యత అవసరం అవుతాయని, వీటి సాధనకు అవసరమైన ఆర్థిక నిధులు అందించాలని కోరడం జరుగుతున్నది. జాతీయ వన్యప్రాణి వారోత్సవాల వేదికగా ప్రజలకు అవగాహన కల్పించడం, వన్యప్రాణులను కాపాడే సంస్థలు లేదా వ్యక్తులను గుర్తించడం, ఆర్థిక నిధుల సేకరణ, ప్రభుత్వాల చొరవ, ప్రజల సహకారం, ఎన్జీవోల చొరవ లాంటి వి నిర్వహిస్తేనే వన్యప్రాణుల పరిరక్షణ ఆవశ్యతకతను వివరించే కార్యశాలలు, సెమినార్లు, ఆన్‌లైన్ లేదా ఆఫ్–లైన్ అవగాహనలు, నిధుల సేకరణ కార్యక్రమాలు, ప్రపంచ దేశాల సమన్వయ సహకారాలు, విజ్ఞాన వితరణలు లాంటివి నిర్వహించడం మంచిది. పర్యావరణ సమతుల్యతకు గొడుగు పట్టడం, జీవవైవిధ్యానికి ఊపిరులూదడం, సహజ అందాలను ఆస్వాదిస్తూ కాపాడుకోవడం లాంటివి నిరంతరం కొనసాగాలి. జీవవైవిధ్య పరిరక్షణతో ఆహార భద్రత, ఔషధాల లభ్యత, శుద్ధ జలాలు/పీల్చే గాలులు, వాతావరణ సానుకూల మార్పులు సమకూరుతాయి. ఈ విషయాలను నేటి మనిషి పెడచెవిన పెట్టి విధ్వంసానికి పాలుపడితే రేపటి తరం మనుగడ ప్రశ్నార్థకం అవుతుందని, మనం కూర్చున్నా కొమ్మను మనమే నరుక్కోవద్దని గుణపాఠం నేర్చుకోవడంతో పాటు జీవవైవిధ్య దీపం ఉండగానే భూగృహాన్ని లేదా ఇల్లును చక్కదిద్దుకుందాం.

# ప్రతిభాశాలి సి.డి.దేశ్‌ముఖ్


సి.డి.దేశ్‌ముఖ్ (జనవరి 14, 1896 – అక్టోబరు 2, 1982) పూర్తి పేరు చింతమన్ ద్వారకానాథ్ దేశ్‌ముఖ్ స్వతంత్ర భారత దేశపు తొలి రిజర్వ్ గవర్నర్‌గా నియమితులైన తొలి భారతీయుడిగా సిడి దేశ్‌ముఖ్‌ను ఎప్పటికీ గుర్తుంచు కుంటారు. భారతీయ నాటి కరెన్సీపై సిడి దేశ్ ముఖ్ సంతకాన్ని చూడవచ్చు. భారతీయ రిజర్వ్ బాంక్ మూడవ గవర్నర్, 1943, ఆగష్టు 11 నుంచి 1949, జూన్ 30 వరకు ఈ పదవిని నిర్వహించారు. ఆ తర్వాత దేశ్‌మఖ్ భారత దేశానికి ఆర్థిక మంత్రిగా నియమితులైనారు. అంతర్జాతీయ ద్రవ్యనిధిలో సంవత్సరానికి 30వేల డాలర్ల వేతనం కాదని దేశసేవకే తన జీవితాన్ని ఆయన అంకితం చేసిన గొప్ప సామాజిక సేవకుడు. ప్లానింగ్ కమిటీ సభ్యుడుగా ఉంటూనే ఆర్థికమంత్రిగా ఉన్నా ప్రతిభాశాలి. బొంబాయి నగరాన్ని కేంద్రం అధీనంలో ఉంచడం ఇష్టపడక దేశ్‌ముఖ్ మంత్రి పదవికి రాజీనామా చేసిన నిబద్దత కలిగిన రాజకీయ నాయకులు. భారత ఆర్థికమంత్రులలో సి.డి. దేశ్‌ముఖ్ అత్యంత ప్రతిభావంతుడు. ఆయన హయాంలో దేశంలో విదేశీ మారక కొరతలేదు. లోటు బడ్జెటు ప్రస్తావన రాలేదు. ద్రవ్యోల్బణం రేటు వెర్రితలలు వేయలేదు. అంతర్జాతీయ మార్కెట్‌లో మన రూపాయి విలువ తగ్గలేదు. ఇండియన్ సివిల్ సర్వీస్ సభ్యుడైన దేశ్‌ముఖ్ కు 1939 నుంచే రిజర్వ్ బ్యాంక్తో సంబంధం ఉంది. 1941లో రిజర్వ్ బ్యాంక్ డిప్యూటి గవర్నర్ గా నియమించ బడ్డారు. 1943లో. ఆ తర్వాత జేమ్స్ టేలర్ నుంచి 3 వ గవర్నర్ గా బాధ్యతలు తీసుకున్నారు. దేశ్‌ముఖ్ గవర్నర్ గా ఉన్న సమయంలో ప్రపంచంలో ముఖ్యమైన ఆర్థిక పరిణామాలు సంభవించాయి. 1943లో రిజర్వు బ్యాంకు గవర్నర్ టెయిలర్ మరణించగా, డిప్యూటీ గవర్నరుగా ఉన్న సి.డి. దేశ్‌ముఖ్‌ని ఏకగ్రీవంగా గవర్నరుగా ఎన్నుకున్నారు. రిజర్వు బ్యాంక్ గవర్నరుగా దేశ్‌ముఖ్ దేశానికి ఎంతో సేవ చేశారు. జూలై 1944లో జరిగిన బ్రెట్టన్ వుడ్స్ సమావేశంలో అతడు కూడా భారత దేశం తరఫునన పాల్గొన్నారు. ఈ సమావేశమే అంతర్జాతీయ ద్రవ్య సంస్థ, ప్రపంచ బ్యాంకు ఏర్పడడానికి కారణమైంది. ఈ రెండు సంస్థల లోనూ దేశ్‌ముఖ్ బోర్డ్ ఆఫ్ గవర్నర్ గా పదేళ్ళ పాటు పనిచేశారు. 1950లో పారిస్లో జరిగిన ఈ రెండు సంస్థల వార్షిక సంయుక్త సమావేశంలో ఇతడు చైర్మెన్ గా వ్యవహరించారు.



1945లో సిమ్లా సమావేశంలో వైస్రాయ్ సభ సభ్యులంతా భారతీయులే ఉండాలని తీర్మానించారు. ఆ జాబితాలో ఆర్థిక సభ్యుడుగా దేశ్‌ముఖ్ పేరు వేయాలని ప్రయత్నించారు. కానీ దేశ్‌ముఖ్ తనకు రాజకీయాలు పడవని తప్పించు కున్నారు. 1950లో ప్లానింగ్ కమిషన్ ఏర్పడింది. ఆ బాధ్యత దేశ్‌ముఖ్ మీద పడింది. అదే సంవత్సరం డా. జాన్ మత్తయ్ ఆర్థికమంత్రిగా రాజీనామా ఇచ్చినప్పుడు దేశ్‌ముఖ్ ఆ స్థానం పొందారు. ప్లానింగ్ కమిటీ సభ్యుడుగా ఉంటూనే ఆర్థికమంత్రిగా ఉన్నారు. 1953 జనవరి 22న దేశ్‌ముఖ్ వివాహం దుర్గాబాయి తో జరిగింది. అది దేశంలో గొప్ప సంచలనం సృష్టించింది. వారి పెళ్లిపత్రంపై నెహ్రూ, కృపలానీ దంపతులు సాక్షులుగా సంతకాలు చేశారు. దుర్గాబాయ్‌తో వివాహం జరిగిన తర్వాత మొదటి జన్మదినాన్ని ఆయన తన ఇంట్లో చాలా నిరాడంబరంగా జరుపు కున్నారు. ఈ సంగతి నెహ్రూకు తెలిసి, తీరిక చేసుకొని నెహ్రూ వాళ్ల ఇంటికి వెళ్లారట. 'ఏం దుర్గాబాయ్! దేశ్‌ముఖ్ నీ భర్తే కావచ్చు.. నా క్యాబినెట్ మంత్రి సుమా!' అని చమత్కరిం చారట. ఆ దంపతులు ఇచ్చిన టీ బిస్కెట్ తీసుకుని నెహ్రూ మందహాసంతో వెళ్లిపోయారట. ఇలాంటి ఆప్యాయత ఈ రోజుల్లో కనిపించడం అరుదు. తన నియోజకవర్గం ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా బొంబాయి నగరాన్ని కేంద్రం అధీనంలో ఉంచడం ఇష్టపడక దేశ్‌ముఖ్ మంత్రి పదవికి రాజీనామా చేశారు. ఆ తర్వాత ఆయన ఢిల్లీ యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్‌గా ఆరేళ్లు చేశారు. దేశ్‌ముఖ్ సేవలను అంతర్జాతీయ ద్రవ్యనిధి వినియోగించు కోవాలని కోరినప్పుడు అందుకు ఆయన అంగీకరించ లేదు. అప్పటికే దేశ్‌ముఖ్ దంపతులు సంక్షేమ కార్యక్రమాలను దేశమంతా విస్తరించి ఉన్నారు. సంవత్సరానికి 30వేల డాలర్ల వేతనం కాదని దేశసేవకే తన జీవితాన్ని ఆయన అంకితం చేశారు. ఇన్ని ఉద్యోగాలు చేసిన ఆయన ఎల్లప్పుడూ నిర్ధనుడే. కూడబెట్టిన ధనమంతా పూణేలో ఉన్న ఇల్లు మాత్రమే. 1952లో దేశ్‌ముఖ్ విద్యనభ్యసించిన కేంబ్రిడ్జి విశ్వ విద్యాలయపు జేసస్ కళాశాల నుంచి గౌరవ ఫెలోగా ఎన్నికైనారు. 1959లో ప్రభుత్వ సర్వీసు రంగంలో రామన్ మెగ్సేసే అవార్డును పిలిప్పీన్స్ కు చెందిన జోస్ అగ్విలార్ తో కల్సి సంయుక్తంగా పొందారు. 1975లో భారత ప్రభుత్వం పద్మ విభూషణ పురస్కారంతో సత్కరించగా, అదే సంవత్సరం ఆయన సతీమణి దుర్గాబాయి దేశ్‌ముఖ్ కూడా పద్మ విభూషణ్ పొందడం, భార్యా భర్తలు ఇద్దరూ ఒకే ఏడాది పురస్కార గ్రహీతలు కావడం విశేషం. 1982, అక్టోబరు 2న మరణించారు.

# చెడుపై మంచి విజయమే 'విజయదశమి'

హిందూ కాలపట్టిక ప్రకారం ఆశ్వయుజ మాసం శుక్ల పక్షం పదవ రోజున ప్రపంచవ్యాప్తంగా హిందూ పౌర సమాజం దసరా – విజయదశమి వేడుకలను అత్యంత ఉత్సాహభరితంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించుపోవడం జరుగుతున్నది. శ్రీరాముడు రాక్షస రావణుడిని సంహరించిన పవిత్ర రోజుగా మాత్రమే కాకుండా దుర్గాదేవి మహిషాసురుడిని వరించిన రోజుగా కూడా పర్వదినం జరుపుకోవడం కొనసాగుతున్నది. మహిషాసురుడనే రాక్షసుడితో తొమ్మిది రోజులు యుద్ధం చేసిన దుర్గాదేవి పదవ రోజుల ఆ రాక్షసుడిని సంహరించడం జరిగిందనే విషయం మనకు తెలుసు. పాండవులు అజ్ఞాతవాసం పూర్తి చేసుకొని తిరిగి తమ ఆయుధాలను జమ్మిచెట్టుపై నుంచి తీసి పూజలు చేసిన అనంతరం కౌరవులను ఓడించారని కూడా మనం శమీ పూజలు నిర్వహిస్తాం, జమ్మి ఆకును బంగారంగా భావించి మన ఆత్మీయులతో పంచుకుంటూ, అందరం క్షేమంగా, సురక్షితంగా ఉండాలని ప్రార్థనలు చేస్తాం. చేడుపై మంచి, అన్యాయంపై న్యాయం, అధర్మంపై ధర్మం విజయంగా విజయదశమి పర్వదినం నిలుస్తున్నది. మనం కూడా మన జీవిత లక్ష్యాలను సుసాధ్యం చేసుకోవడానికి మనలో ఉన్న బలహీనతలు లేదా చెడు అలవాట్లను త్యాగం చేసుకుంటూ బలాలను పటిష్ట పరుచుకుంటూ ముందుకు సాగడానికి ఈ పర్వదినం ప్రేరణగా నిలుస్తున్నది. ఆయుధ పూజను చేసే ఆచారం మనలో జీవన సాఫల్య నైపుణ్యాలను పెంపొందించుకోవడాన్ని సూచిస్తున్నది. ఆంధ్రప్రదేశ్‌లో శరన్నవరాత్రి, తెలంగాణలో బతుకమ్మ పండుగలను శక్తి స్వరూపిణి ప్రతిరూపాలుగా పూజలుగా నిర్వహించుకుంటున్నాం. దుర్గాష్టమి రోజు సద్దుల బతుకమ్మ వేడుకలు జరుగుతాయి. మరునాడు వచ్చే మహర్నవమి అనంతరం వైభవంగా విజయదశమి వేడుకలు నిర్వహిస్తారు. శమీ పూజ, అపరాజిత పూజలను ఈ పవిత్ర దినాన నిర్వహిస్తారు. చెడుపై మంచి విజయంగా పదితలల రావణుడిని శ్రీరాముడు సంహరించిన రోజుగా రావణుడి దిష్టి బొమ్మను 'రావణ వధ' లేదా 'రావణ దహనం' కార్యక్రమాలను కూడా నిర్వహించడం జరుగుతోంది. ఆ విధంగా తొమ్మిది రోజుల (నవరాత్రుల) పూజ అనంతరం పదవ రోజు విజయదశమి వేడుకలు నిర్వహించుకుంటున్నాం. ఈ రోజున దేశవ్యాప్తంగా దుర్గ, సరస్వతి, లక్ష్మి, గణేశ్ విగ్రహాలను సమీప నదుల్లో లేదా జలాశయాల్లో నిమజ్జనం చేస్తారు. పూజించాల్సిన వాహనాలు, ఆయుధాలు, పని మెట్లను శుభ్ర పరుచుకోవడం, ఆయుధాలను ఎరుపు వస్త్రాల్లో ఉంచడం, పవిత్ర గంగా జలాలను చల్లి శుద్ధి చేయడం, పసుపు–కుంకుమ–గంధం పూల మాలలు సమర్పించడం, దీపం వెలిగించి ధూపం వేయడం, జమ్మి ఆకులతో పూజ చేయడం, అక్షింతలు–స్వీట్స్ సమర్పించడం లాంటి పవిత్ర ఆచారాలను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించుపోవడం ఆనవాయితీగా వస్తున్నది. మనలోని రాక్షస ఆలోచనలకు నిప్పు పెట్టి, సదాలోచనలకు పూజలు చేసి ఆహ్వానించి మన జీవితాల్లో కూడా మనం విజయ తీరాలు చేరాలని విజయదశమి వేడుకలు బోధిస్తున్నాయి. చదువుతో పాటు సంస్కారం, అవసర నైపుణ్యాలను కూడగట్టుకొని, ఆ నైపుణ్యాలను పదునైన ఆయుధాలుగా మలుచుకొని మన లక్ష్యాలను ఛేదించే ప్రయత్నాలను మనస్ఫూర్తిగా చేద్దాం. సామరస్యం, శక్తి రూపం, ఐక్యత, చెడు త్యాగం, మంచిని




ఆహ్వానించడం లాంటి లక్షణాలే చిహ్నాలుగా విజయదశమి – దసరా వేడుకలు నిర్వహించుకుంటున్నాం. మనలోని చెడు ఆలోచనలపై మంచి భావనలు విజయం సాధించాలని కోరుకుందాం. విజయదశమి శుభవేళ ఏ పని ప్రారంభించినా విజయం వరిస్తుందని బలంగా నమ్ముతాం. సరికొత్త ఆలోచనలకు ఈ విజయదశమి శుభారంభం కావాలని ఆ దుర్గామాతను, శ్రీరామచంద్రుడు స్వామిని మనసారా కోరుకుందాం.

# చందానగర్ పీ.జే.ఆర్ స్టేడియంలో ఘనంగా బతుకమ్మ సంబురాలు..

**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీమతి వి. పూజిత జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో, శ్రీకృష్ణ యూత్ అసోసియేషన్ సమన్వయంతో తెలంగాణ సంప్రదాయ బతుకమ్మ పండుగ ను ఘనంగా నిర్వహించబడింది. ఈ వేడుకలు మంగళవారం రోజు సాయంత్రం చందానగర్ పీ.జే.ఆర్ స్టేడియంలో వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి పరిధి మహిళలు, కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున హాజరై బతుకమ్మలను అలంకరించి, పాటలు పాడుతూ సాంప్రదాయబద్ధంగా పాల్గొన్నారు. ఈ సందర్భంలో శ్రీమతి పూజిత జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవడంలో బతుకమ్మ పండుగకు ప్రత్యేక స్థానం ఉందని, ఇది స్త్రీ శక్తికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఫిషర్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్, సోషల్ మీడియా చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి, ఆర్య వైశ్య చైర్మన్ కాల్వ సుజాత, కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, మియాపూర్ డివిజన్ జనరల్ సెక్రటరీ యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్, మారబోయిన అనిల్ కుమార్ యాదవ్ తదితరులు



పాల్గొని ప్రజలందరికీ బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు సమిష్టిగా బతుకమ్మ

## వావిల్లపల్లి ఎంపీటీసీ బరిలో ఉంటా

కాంగ్రెస్ పార్టీ మండల మీడియా కన్వీనర్ శ్రీరాముల రవి



**సంస్థాన్ నారాయణపురం అక్టోబర్ 01( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు, మండల కాంగ్రెస్ పార్టీ మీడియా కన్వీనర్, గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యుడు శ్రీరాముల రవి ఎంపీటీసీ టికెట్ కోసం ఆశిస్తున్నట్లు వెల్లడించారు. చిన్ననాటి నుండే ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చి, అధికారులను స్పందింపజేసి పరిష్కరింపజేసిన రవి, స్థానికంగా ప్రజలలో విశ్వసనీయతను పొందారు. రవి నాన్న శ్రీరాముల మైసయ్య కూడా కొన్ని పర్యాయాలు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షునిగా పనిచేసి పార్టీకి కట్టుబడి 40 సంవత్సరాలుగా పని చేస్తున్నారు, ఇప్పటివరకు ఆ కుటుంబం నుండి కనీసం వార్డు మెంబర్ కూడా చేయలేదు. రవి కూడా పార్టీ కోసం నిరంతరం కృషి చేస్తున్నారు. అదే విధంగా ఇందిరమ్మ కమిటీ సభ్యునిగా, మండల మీడియా కన్వీనర్ గా ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తున్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అధిష్టానం తనకు ఎంపీటీసీ టికెట్ ఇస్తే ప్రజాసేవకు అంకితభావంతో కృషి చేస్తానని శ్రీరాముల రవి తెలిపారు. ప్రజల ఆదరణతోనే పార్టీ మరింత బలపడుతుందని, తాను గెలుపు సాధించి పార్టీ జెండా ఎగురవేస్తానని నమ్మకంగా పేర్కొన్నారు.

## ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు

-మాజీ కౌన్సిలర్ కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి



**చౌటుప్పల్. అక్టోబర్ 01. ప్రభాత సూర్య :** దుర్గాష్టమి, మహార్నవమి, విజయదశమి పర్వదినాలను పురస్కరించుకొని మాజీ కౌన్సిలర్ కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి చౌటుప్పల్ పట్టణ, మండల, గ్రామాల ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. లోకకంతకుడైన మహిషాసురుడిని జగన్మాత సంహరించినందుకు, చెడుపై మంచి సాధించిన విజయానికి, దుష్టశక్తులపై దైవశక్తుల గెలుపునకు ప్రతీకగా జరుపుకునే పండుగ దసరా అని వివరించారు. చెడు ఎంత దుర్మార్గమైనదైనా, ఎంత శక్తివంతమైనదైనా.. మంచితనాన్నే అంతిమ విజయం వరిస్తుందని పేర్కొన్నారు. ఆ జగన్మాత ఆశీస్సులతో ఈ దసరా పండుగ అందరి జీవితాలలో వెలుగులు నింపాలని, సుఖశాంతులతో, సిరి సంపదలతో తులతూగాలని, అన్ని పనులలో విజయాలు సాధించాలని, దుర్గాదేవి దీవెనలు, ఆశీస్సులు కుటుంబంలోని ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరుకుంటూ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు.


## ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు

వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి



**చౌటుప్పల్. అక్టోబర్ 01. ప్రభాత సూర్య :** దుర్గాష్టమి, మహార్నవమి, విజయదశమి పర్వదినాలను పురస్కరించుకొని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి చౌటుప్పల్ పట్టణ, మండల, గ్రామాల ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. లోకకంతకుడైన మహిషాసురుడిని జగన్మాత సంహరించినందుకు, చెడుపై మంచి సాధించిన విజయానికి, దుష్టశక్తులపై దైవశక్తుల గెలుపునకు ప్రతీకగా జరుపుకునే పండుగ దసరా అని వివరించారు. చెడు ఎంత దుర్మార్గమైనదైనా, ఎంత శక్తివంతమైనదైనా. . మంచితనాన్నే అంతిమ విజయం వరిస్తుందని పేర్కొన్నారు. ఆ జగన్మాత ఆశీస్సులతో ఈ దసరా పండుగ అందరి జీవితాలలో వెలుగులు నింపాలని, సుఖశాంతులతో, సిరి సంపదలతో అన్ని పనులలో విజయాలు సాధించాలని, దుర్గాదేవి దీవెనలు, ఆశీస్సులు కుటుంబంలోని ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరుతూ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు.

## శిల్పారామం లో బతుకమ్మ మరియు దసరా ఉత్సవాలు .....



**మాదాపూర్ ప్రభాత సూర్య :** శిల్పారామం మాదాపూర్ లో నవరాత్రి, బతుకమ్మ మరియు దసరా సెలెబ్రేషన్స్ అండ్ సారీస్ అఫ్ ఇండియా మేళ ను నిర్వహిస్తున్నారు. శిల్పారామం మహిళా సిబ్బంది బతుకమ్మ ను పేర్చి సద్దుల బతుకమ్మ ను నిర్వహించుకున్నారు. శిల్పారామం మరియు సౌత్ సెంట్రల్ జోన్ కల్చరల్ సెంటర్ నాగపూర్ వారి సంయుక్త నిర్వహణలో "లోక్ కళా యాత్ర" జానపద నృత్యోత్సవం ఎంతగానో అలరించింది. తెలంగాణ కోలాటం, మధ్య ప్రదేశ్ జానపద నృత్యం గుదుంబాజా , చత్తీస్గఢ్ జానపద నృత్యం కామరా నృత్యం, చత్తీస్గఢ్ గెడి నృత్యం, మహారాష్ట్ర సొంగి ముఖవాటే మాస్క్ డాన్స్ నృత్య లు ఎంతగానో అలరించాయి. శ్రీమతి అపర్ణ ధూళిపాళ శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో జయము జయము, కులుకాగా నడవరో,జయ జయ దుర్గే , అలరులు కురియగా , మహేశ్వరి మహాకాళి అంశాలను ఆరుషి, యామిని, సురభి లు ప్రదర్శించి మెప్పించారు.

# నల్గొండ బిఎస్ఎన్ఎల్ కార్యాలయంలో సిల్వర్ జూబ్లీ వేడుకలు

ముఖ్య అతిథిగా పాల్గొన్న పి వెంకటేశం జనరల్ మేనేజర్




**నల్గొండ అక్టోబర్ 1 ప్రభాత సూర్య** నల్గొండ పట్టణం పానగల్ రోడ్డులో గల బిఎస్ఎన్ఎల్ కార్యాలయంలో బుధవారం పి. వెంకటేశం జనరల్ మేనేజర్ అధ్యక్షతన ఘనంగా సిల్వర్ జూబ్లీ నిర్వహించి మాట్లాడారు బిఎస్ఎన్ఎల్ నెట్ వర్క్ మారుమూల గ్రామాలలో ఫోర్ జి సేవలు అందుతున్నాయని అదేవిధంగా రిమోట్ ఏరియాలలో కూడా ఫోర్ జి సేవలు చేసేందుకు కృషి చేస్తుందని,, ప్రతి ఒక్కరు బిఎస్ఎన్ఎల్ నెట్ వర్క్ ని సద్వినియోగం చేసుకొని పౌర సమాచార సేవలు పొందాలని రానున్న రోజుల్లో బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ ని విస్తృతంగా సేవలు అందుతాయని మరియు ఆకర్షంతమైన ప్లాన్స్ ఉన్నాయని కస్టమర్లు గమనించాలని బిఎస్ఎన్ఎల్ కస్టమర్లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మురళీ కృష్ణారెడ్డి,, సత్యనారాయణ,, సుబ్బారావు,, జీవన్ కుమార్,, పెంటయ్య,, శార్దుల్,, వెంకన్న సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## దసరా శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ పార్టీ

మాదాపూర్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్.




**మాదాపూర్ ప్రభాత సూర్య :** దసరా పండుగ సందర్భంగా మాదాపూర్ ఇన్స్పెక్టర్ కృష్ణమోహన్ ను బుధవారం బీ ఆర్ ఎస్ పార్టీ మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్. కలిసి ,శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు భిక్షపతి ముదిరాజ్, కృష్ణ, లక్ష్మణ్, వెంకటేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు

-మాజీ కౌన్సిలర్ కామిశెట్టి శైలజ భాస్కర్



**చౌటుప్పల్. అక్టోబర్ 01. ప్రభాత సూర్య :** దుర్గాష్టమి, మహార్నవమి, విజయదశమి పర్వదినాలను పురస్కరించుకొని మాజీ కౌన్సిలర్ కామిశెట్టి శైలజ భాస్కర్ చౌటుప్పల్ పట్టణ, మండల, గ్రామాల ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. లోకకంతకుడైన మహిషాసురుడిని జగన్మాత సంహరించినందుకు, చెడుపై మంచి సాధించిన విజయానికి, దుష్టశక్తులపై దైవశక్తుల గెలుపునకు ప్రతీకగా జరుపుకునే పండుగ దసరా అని వివరించారు. చెడు ఎంత దుర్మార్గమైనదైనా, ఎంత శక్తివంతమైనదైనా.. మంచితనాన్నే అంతిమ విజయం వరిస్తుందని పేర్కొన్నారు. ఆ జగన్మాత ఆశీస్సులతో ఈ దసరా పండుగ అందరి జీవితాలలో వెలుగులు నింపాలని, సుఖశాంతులతో, సిరి సంపదలతో తులతూగాలని, అన్ని పనులలో విజయాలు సాధించాలని, దుర్గాదేవి దీవెనలు, ఆశీస్సులు కుటుంబంలోని ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరుకుంటూ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు.

# దసరా శుభాకాంక్షలు

మంచాల కీర్తి, వైష్ణవి, కెన్నీ.



**నల్గొండ అక్టోబర్ 01. ప్రభాత సూర్య** దుర్గాష్టమి, మహార్నవమి, విజయదశమి పర్వదినాలను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, నల్గొండ ఉమ్మడి జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. లోకకంతకుడైన మహిషాసురుడిని జగన్మాత సంహరించినందుకు చెడుపై మంచి సాధించిన విజయానికి, దుష్టశక్తులపై దైవశక్తుల గెలుపునకు ప్రతీకగా జరుపుకునే పండుగ దసరా అని వివరించారు. చెడు ఎంత దుర్మార్గమైనదైనా,ఎంత శక్తివంతమైనదైనా. మంచితనాన్నే అంతిమ విజయం వరిస్తుందని పేర్కొన్నారు.ఆ జగన్మాత ఆశీస్సులతో ఈ దసరా పండుగ అందరి జీవితాలలో వెలుగులు నింపాలని, సుఖశాంతులతో, సిరి సంపదలతో తులతూగాలని, అన్ని పనులలో విజయాలు సాధించాలని, దుర్గాదేవి దీవెనలు, ఆశీస్సులు కుటుంబంలోని ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరుతూ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మంచాల నరసింహ,, మంచాల సుధాకర్ మంచాల మనోహర్,, మంచాల విగ్నేష్,, మంచాల లక్ష్మమ్మ, , మంచాల ఝాన్సీ,, మంచాల సబిత,, తదితరులు పాల్గొన్నారు

## మునుగోడు నియోజకవర్గ ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు

రావుల శ్రీను



**మునుగోడు అక్టోబర్ 1: (ప్రభాత సూర్య)** చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే దసరా పండుగ పురస్కరించుకొని మునుగోడు నియోజకవర్గ ప్రజలకు రావుల శ్రీను దసరా శుభాకాంక్షలు తెలిపారు, దసరా ప్రజల జీవితాలలో కొత్త వెలుగులను నింపాలని ఆకాంక్షిస్తూ, దసరా పండగ మనిషిని మంచి మార్గంలో నడిపించడానికి ఒక స్ఫూర్తిగా నిలుస్తుంది అన్నారు, శమిపూజ చేసి జమ్మి ఆకును బంగారంగా భావించి అలయ్ బలయ్ తీసుకోవడం, పెద్దల ఆశీర్వాదం తీసుకోవడం.. శుభసూచకంగా భావించే పాలపిట్టను దర్శించుకోవడం తెలంగాణకు ప్రత్యేకమని గుర్తు చేశారు, తెలంగాణ అప్రతిహత విజయాలతో అభివృద్ధి సాధించాలని, ప్రజలందరికీ సుఖసంతోషాలతో పండుగ జరుపుకోవాలని ఆయన దుర్గామాతను ప్రార్థించారు.

## ఆర్‌బీఎల్ బ్యాంకులో ఎల్ఐసీ బీమా పాలసీలు

దేశీయ అతిపెద్ద బీమా దిగ్గజం లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(ఎల్ఐసీ)తో బ్యాంకస్సురెన్స్ భాగస్వామ్యం కుదుర్చుకున్నట్టు ప్రైవేట్ రంగ ఆర్‌బీఎల్ బ్యాంకు మంగళవారం ప్రకటించింది. ఇరు సంస్థల మధ్య కుదిరిన ఈ ఒప్పందంతో ఆర్‌బీఎల్ బ్యాంకు కస్టమర్లు బ్యాంకు బ్రాంచ్‌లు, డిజిటల్ ఛానెళ్ల ద్వారా ఎల్ఐసీకి చెందిన అన్ని రకాల జీవిత బీమా పాలసీలను పొందడానికి వీలు కల్పిస్తుందని బ్యాంకు అధికారిక ప్రకటనలో తెలిపింది. ఈ భాగస్వామ్యం ద్వారా ఆర్‌బీఎల్ బ్యాంక్ కస్టమర్లకు టర్మ్ ప్లాన్‌లు, ఎండోమెంట్ పాలసీలు,

## ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు

-కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ కుమార్ గౌడ్



**చౌటుప్పల్. అక్టోబర్ 01. ప్రభాత సూర్య :** దుర్గాష్టమి, మహార్నవమి, విజయదశమి పర్వదినాలను పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ కుమార్ గౌడ్ చౌటుప్పల్ పట్టణ, మండల, గ్రామాల ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. లోకకంతకుడైన మహిషాసురుడిని జగన్మాత సంహరించినందుకు, చెడుపై మంచి సాధించిన విజయానికి, దుష్టశక్తులపై దైవశక్తుల గెలుపునకు ప్రతీకగా జరుపుకునే పండుగ దసరా అని వివరించారు. చెడు ఎంత దుర్మార్గమైనదైనా, ఎంత శక్తివంతమైనదైనా.. మంచితనాన్నే అంతిమ విజయం వరిస్తుందని పేర్కొన్నారు. ఆ జగన్మాత ఆశీస్సులతో ఈ దసరా పండుగ అందరి జీవితాలలో వెలుగులు నింపాలని, సుఖశాంతులతో, సిరి సంపదలతో తులతూగాలని, అన్ని పనులలో విజయాలు సాధించాలని, దుర్గాదేవి దీవెనలు, ఆశీస్సులు కుటుంబంలోని ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరుకుంటూ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు

## తెలంగాణ ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు...

వల్లెపు మాధవరావు...



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** జాతీయ బిసి సంక్షేమ సంఘం శేరిలింగంపల్లి నియోజకవర్గ అధ్యక్షులు వల్లెపు మాధవరావు తెలంగాణ ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరూ దుర్గామాత ఆశీస్సులతో సుఖ సంతోషాలతో సంతోషంగా ఉండాలని తెలియజేశారు. అమ్మవారి ఆశీస్సులు ఆశీర్వాదం ప్రతి ఒక్కరు పై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుతున్నారు.

# గట్టుప్పల్ మండలం జడ్పిటిసి టికెట్ వెల్మకన్నె అభ్యర్థికే కేటాయించాలంటూ బిఆర్ఎస్ గ్రామశాఖ డిమాండ్



**గట్టుప్పల్ ప్రభాతసూర్య 2** గట్టుప్పల్ మండల పరిధిలో జరగనున్న మరియు ఎన్నికలు ఆసక్తికరంగా మారాయి. వెల్మకన్నె గ్రామం నుంచి బిఆర్ఎస్ పార్టీ తరపున నలుగురు అభ్యర్థులు బరిలో దిగేందుకు సిద్ధంగా ఉన్నారని గ్రామశాఖ ప్రకటించింది. వెల్మకన్నె సర్పంచ్ పదవి జనరల్ కేటగిరీలో ఉండటంతో, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పోటీకి ఉత్సాహం చూపిస్తున్నారు. అభ్యర్థుల ఎంపికలో ఏకాభిప్రాయం సాధించేందుకు పార్టీ తదుపరి సమావేశం ఏర్పాటు చేయనుందని, తర్వాత మరియు అధికారిక అభ్యర్థుల పేర్లను ప్రకటిస్తామని గ్రామ శాఖ స్పష్టం చేసింది. జడ్పిటిసి టికెట్‌ను వెల్మకన్నె అభ్యర్థికే కేటాయించాలని డిమాండ్ చేస్తూ గ్రామ శాఖ ఏకగ్రీవ తీర్మానం చేసింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రావుల ఐలయ్య, తందారుపెల్లి లింగం గౌడ్, మాజీ ఉపసర్పంచ్ భీమనపల్లి సైదులు, గ్రామ శాఖ అధ్యక్షుడు రుద్రగోని వెంకటేష్, ఉపాధ్యక్షుడు భీమనపల్లి రవిశంకర్, కార్యదర్శి భీమనపల్లి ప్రవీణ్, మాజీ అధ్యక్షుడు భీమనపల్లి సత్తయ్య, యూత్ ఉపాధ్యక్షుడు వరికుప్పల మహేష్ పాల్గొన్నారు. అలాగే అచ్చయ్య, సైదులు, మైల వెంకటేశం, పెద్ద పాపయ్య, యాదగిరి, వనం రమేష్, నరసింహ తదితర గ్రామ శాఖ కార్యకర్తలు హాజరయ్యారు.

# సంఘటిత భారత నిర్మాణమే ఆర్.ఎస్.ఎస్ లక్ష్యం

బండిరాజుల శంకర్




**చౌటుప్పల్. అక్టోబర్ 01. ప్రభాత సూర్య :** వ్యక్తి నిర్మాణం ద్వారా సంఘటిత భారత్ నిర్మాణమే రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ లక్ష్యమని ఆర్.ఎస్.ఎస్. యాదాద్రి భువనగిరి జిల్లా సహసంఘ చాలక్ బండిరాజుల శంకర్ అన్నారు. సంఘ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా బుధవారం పంతంగి గ్రామంలో నిర్వహించిన విజయదశమి ఉత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. 1925 లో విజయదశమి పర్వదినం రోజున కేవలం ఐదుగురు బాలలతో పరమ పూజ్య డాక్టర్ జీ స్థాపించిన రా.స్వ.సం. ఇంతింతై వటుడింతై అన్న చందంగా ఇవాళ ప్రపంచ వ్యాప్తంగా వేలాది శాఖలతో, లక్షలాది మంది స్వయంసేవకులతో కార్యక్రమాలు నిర్వహిస్తోందని ఆయన అన్నారు. సంఘానికి ఊపిరి అయిన శాఖా పద్ధతి ద్వారా దేశం కోసం పని చేసే ఎంతోమంది కార్యకర్తలు నిర్మాణమై దేశ సేవలో ముందున్నారని అన్నారు. ఎక్కడ ఆపద వస్తే ముందుంటారని అన్నారు. శతాబ్ది ఉత్సవాల సందర్భంగా "పంచ పరివర్తన్" పై ప్రత్యేక శ్రద్ధతో సంఘం కార్యక్రమాల రూపకల్పన చేసిందని చెబుతూ సమాజంలో ఎలాంటి అంతరాలు లేని సామాజిక సమరసత సాధన, కుటుంబ వ్యవస్థను శక్తివంతం చేయడం, పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం, స్వదేశీ భావనను పెంపొందించడం, పౌర విధులను సక్రమంగా పాటించడం-ఈ ఐదు విషయాల పట్ల సమాజంలో జాగృతి కల్పించడం కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నిమ్స్ రిటైర్డ్ ఉద్యోగి యంజాల యాదయ్య మాట్లాడుతూ. . రాష్ట్రీయ స్వయంసేవక సంఘం చేస్తున్న సేవలు ఎంతో శ్లాఘనీయమని అన్నారు. పంతంగి గ్రామ వీధుల్లో పథసంచలన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాతరాజు ఆగయ్య, చినుకని యువరాజు, వెలిజాల మహేశ్, దూడల బిక్షం, చినుకని మల్లేశం, శాగ చంద్రశేఖర్, బాతరాజు వెంకటేష్, భాస్కర్, లింగస్వామి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బుక్కా సత్యనారాయణ కు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జీవిత సాఫల్య జాతీయ అవార్డు 2025



**ఖమ్మం ( సూర్య ప్రతినిధి )** ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ కవి రచయిత సామాజిక సేవకులు డాక్టర్ బుక్కా సత్యనారాయణ కు డాక్టర్ దోమ నా చిన్నారావు వెల్ఫేర్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు వారు అందించే డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జీవిత సాఫల్య జాతీయ పురస్కా నికి ఎంపిక అయ్యారు. ఈ మేరకు ఆయనకు బుధవారం సమాచారం అందింది. డాక్టర్ దోమలు చెన్నారావు వెల్ఫేర్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు వారు తమ సంస్థ దశమ వార్షికోత్సవం పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా వివిధ రంగాలకు చెందిన లబ్ధ ప్రతిష్టులైన వారిని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జీవిత సాఫల్య జాతీయ అవార్డు 2025 ప్రధానం ఎంపిక చేసి వారిని హైదరాబాద్ నగరానికి సగర్వంగా ఆహ్వానించి రవీంద్రభారతిలో పురస్కారం ఈ నెల 12 న పురస్కారం ప్రధానం చేయనున్నారు. ఈ క్రమంలో ఖమ్మం కవి డాక్టర్ బుక్కా సత్యనారాయణ సాహితీ విభాగంలో సామాజిక సేవలో విశేష కృషి చేస్తున్నందుకు గాను డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జీవిత సాఫల్య జాతీయ అవార్డు 2025 పురస్కారానికి ఎంపికయ్యారు. ఈ నెల 23 న రవీంద్రాభారతిలో ఉదయం 10 నుండి జరిగే తమ సంస్థ దశమ వార్షికోత్సవ వేడుకలలో సత్యనారాయణకు ఈ పురస్కారం ప్రధానం పేరునట్లు ఆ సంస్థ నిర్వాహకులు దోమల చిన్నారావు తెలిపారు. డాక్టర్ సత్యనారాయణ తన సాహితీ క్షేత్రంలో మట్టి మనుషుల మౌనం నివురు గప్పిన నిజం 60 ఏళ్ల సామాజిక సాహితీ ప్రస్థానం మొదలైన పుస్తకాలు రచించి ముద్రించి తన కలం ద్వారా ప్రజలలో చైతన్యం రగిలించారు. వీరుపూర్తి కాలపు వికాస వేదిక సాహితీ సంస్థ గౌరవాధ్యక్షులుగా పనిచేయుచున్నారు. ఇంకా వివిధ రంగాలలో వివిధ సంఘాలలో పూర్తికాలకు సభ్యులుగా సామాజిక సేవలో పనిచేస్తున్నారు. ఈనెల 12న హైదరాబాదులో జరిగే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత సాఫల్య జాతీయ పురస్కారం ప్రధాన ఉత్సవానికి ముఖ్య అతిథులుగా మన భారత ప్రధాని నరేంద్ర మోడీ జి స్నేహితుడు డాక్టర్ అశ్విని కుమార్ పాండ్యా గుజరాత్ ఇంటర్నేషనల్ సోషల్ వర్కర్ సీనియర్ సెంట్రల్ రైల్వే కమీషన్ ఆఫీసర్ (రిటైర్) డాక్టర్ ఆలపాటి ధర్మారావు( టాగ్ లైన్ కింగ్) ప్రపంచ మోటివేషనల్ స్పీకర్ హైదరాబాద్. డాక్టర్ దాడి సత్యనారాయణ( ఎక్స్ మేయర్ విశాఖపట్నం ఆంధ్ర ప్రదేశ్.) నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ చైర్మన్. ముఖ్య అతిథులుగా ఎస్కె రెహమాన్ (ఐఆర్ఎస్) చీఫ్ కమిషనర్ సెంట్రల్ జిఎస్టి. డాక్టర్ బి నాగేశ్వరరావు ఇన్కమ్ టాక్స్ డిపార్ట్మెంట్ న్యూఢిల్లీ. డాక్టర్ బి శ్రీనివాసరావు సీనియర్ న్యాయవాది సుప్రీంకోర్టు. తదితరులు హాజరవుతున్నట్లు చెప్పారు. ఖమ్మం కవి డాక్టర్ సత్యనారాయణ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత సాఫల్య పురస్కారానికి ఎంపిక కావటం పట్ల పలు సాహితీ సంస్థల బాధ్యులు మువ్వా శ్రీనివాసరావు మామా పురుషోత్తం రాస మల్ల ఉపేందర్ దాస రోజు శ్రీనివాసరావు కట్టుకోజుల రమేష్ కపిల రామ్ కుమార్ వికాస వేదిక సాహితీ సమస్త రాష్ట్ర అధ్యక్షులు సాధనాల వెంకటస్వామి నాయుడు ప్రధాన కార్యదర్శి లేనని శ్రీనివాస్ కొంపెల్లి రామయ్య ఆంబో జయవాస్ గాజుల భారతి తిరునగిరి శ్రీనివాస్ ఆవుల వీరభద్రం ప్రముఖ ప్రకృతి సేవకులు జయరాజు ములక సురేష్ తెలంగాణ రచయితల వేదిక అధ్యక్షులు డాక్టర్ ఆంజనేయులు పలువురుకవులు రచయితలు సాహితీ సంస్థల నిర్వాహకులు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.

# శ్రీ మహిషాసుర మర్ధని దేవి అవతారంలో అమ్మవారు ని దర్శించుకున్న భక్తులు

**సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 01( ప్రభాత సూర్య )** యాదాద్రి భువనగిరి సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రము లోని శ్రీశ్రీశ్రీ అన్నపూర్ణేశ్వరి నిత్య అన్నప్రసాద సేవ ఆశ్రమ ట్రస్ట్ ఆధ్వర్యంలో నవరాత్రి ఉ త్సవాలలో భాగంగా 10వ రోజు శ్రీ మహిషాసుర మర్ధని దేవి అవతారంలో అమ్మవారు దర్శనమివ్వగా భక్తులు అధిక సంఖ్యలో హాజరై దర్శించుకున్నారు. ఈ సందర్భంగా భక్తులకు ఆశ్రమం వ్యవస్థాపకులు శ్రీ శ్రీ శ్రీ శంకరానంద స్వామి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.



## శ్రీదుర్గా శరన్నవరాత్రి ఉత్సవ నగర సంకీర్తన



**చౌటుప్పల్. అక్టోబర్ 01. ప్రభాత సూర్య:** చౌటుప్పల పురపాలికలోని హనుమాన్ నగర్ లో బుధవారం తెల్లవారుజామున శ్రీ భావన ఋషి కళానికేతన్, శ్రీ దుర్గా దీక్ష మాలధారులు నగర సంకీర్తన గావించారు. సమపనోత్సవములో మాజీ కౌన్సిలర్ కామిశెట్టి శైలజ భాస్కర్ పాల్గొని మాట్లాడుతూ.. ఈ శక్తి సమూపార్జనా రాత్రి ఉత్సవాలలో ధార్మిక, ఆధ్యాత్మిక పరిమళాలను పరివ్యాప్తం చేయడం కోసం నగర సంకీర్తన నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రతి హృదిలో, మదిలో ధర్మనిరతి పెంపొందించడానికి ఈ దుర్గా శరన్నవరాత్రి ఉత్సవములు దోహదం చేస్థాయని తెలిపారు. ఈ నగర సంకీర్తనములో శ్రీ భావన ఋషి కళానికేతన్ వ్యవస్థాపక అధ్యక్షులు బడుగు శ్రీరాములు,ప్రధాన కార్యదర్శి పోలోజు రాజు, ప్రచార కార్యదర్శి పూలజ వెంకటాచారి, సభ్యులు దార హరికుమార్, సీత తిరుమలేష్, గోశిక బాల నరసింహ, గురుస్వామి గోశిక పురుషోత్తం, కర్నాటి శ్రీశైలం,పుష్కర రవీందర్, గుర్రం నరసింహ, పిల్లలమర్రి యాదగిరి, అందగట్ల ఆనంద్, గోషిక ధనుంజయ్య,గోషిక అంజయ్య, హనుమాన్ కాలనీ వాసులు గుర్రం వెంకటేశం,భీమిడి మోహన్ రెడ్డి, తడక నరసింహ, కాసోజు మధు, ఎల్లయ్య, కాసోజు నరసింహాచారి,ఓర్సు రాజు యోగి పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య.



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 1:** విజయదశమి పర్వదినం సందర్భంగా జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ,జిల్లా ప్రజలకు పండగ శు భాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే ఈ పండుగ ప్రతి ఇంటిలో ఆనందోత్సాహాలను నింపాలని, చేపట్టిన కార్యక్రమాలు విజయవంతం కావాలని ఆమె ఆకాంక్షించారు. మాత దుర్గాదేవి కృపతో అందరూ ఆరోగ్యవంతంగా, సుఖసంతోషాలతో, సిరిసంపదలతో జీవించాలని కలెక్టర్ కోరారు. ఈ విజయదశమి ప్రతి ఒక్కరికి విజయాలు చేకూర్చాలని అభిలాషించారు. అందరూ శాంతియుత, ఆనందోత్సాహాల మధ్య దసరా పండుగను జరుపుకోవాలని ఆమె సూచించారు.

## ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు

-కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్



**చౌటుప్పల్. అక్టోబర్ 01. ప్రభాత సూర్య :** దుర్గాష్టమి, మహార్నవమి, విజయదశమి పర్వదినాలను పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నర్సింహగౌడ్ చౌటుప్పల్ పట్టణ, మండల, గ్రామాల ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. లోకకంఠకుడైన మహిషాసురుడిని జగన్మాత సంహరించినందుకు, చెడుపై మంచి సాధించిన విజయానికి, దుష్టశక్తులపై దైవశక్తుల గెలుపునకు ప్రతీకగా జరుపుకునే పండుగ దసరా అని వివరించారు. చెడు ఎంత దుర్మార్గమైనదైనా, ఎంత శక్తివంతమైనదైనా. . మంచితనాన్నే అంతిమ విజయం వరిస్తుందని పేర్కొన్నారు. ఆ జగన్మాత ఆశీస్సులతో ఈ దసరా పండుగ అందరి జీవితాలలో వెలుగులు నింపాలని, సుఖశాంతులతో, సిరి సంపదలతో తులతూగాలని, అన్ని పనులలో విజయాలు సాధించాలని, దుర్గాదేవి దీవెనలు, ఆశీస్సులు కుటుంబంలోని ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరుకుంటూ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు.

## గ్రామ ప్రజలకు దసరా పర్వదిన శుభాకాంక్షలు

కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల విజయలక్ష్మి - లింగస్వామి



**సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 01( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ప్రజా సమస్యలపై పార్టీ శ్రేణులను కలుపుకొని ఎప్పటికప్పుడు పోరాడుతూనే ఉంటామని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల విజయలక్ష్మి- లింగస్వామి అన్నారు. ప్రజలకు దసరా పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఆ భగవంతుని కృపతో కాలం బాగా అయి రైతులు, ప్రజలు సుఖశాంతులతో ఉండాలని అన్నారు. కార్యకర్తలకు ఆపద అంటే అండగా ఉండి వారిని అన్ని విధాల ఆదుకుంటానన్నారు. సాయం కోరి వచ్చే పేద ప్రజలకు తాను ఎప్పుడు ఉండి తన వంతు సహాయ సహకారాలు అందిస్తూనే ఉంటానని తెలిపారు.

## ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు

మంచాల కెన్నీ,, హిమాన్ష



**నల్గొండ అక్టోబర్ 01. ప్రభాత సూర్య** దుర్గాష్టమి, మహార్నవమి, విజయదశమి పర్వదినాలను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, నల్గొండ ఉమ్మడి జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. లోకకంఠకుడైన మహిషాసురుడిని జగన్మాత సంహరించినందుకు చెడుపై మంచి సాధించిన విజయానికి, దుష్టశక్తులపై దైవశక్తుల గెలుపునకు ప్రతీకగా జరుపుకునే పండుగ దసరా అని వివరించారు. చెడు ఎంత దుర్మార్గమైనదైనా, ఎంత శక్తివంతమైనదైనా. మంచితనాన్నే అంతిమ విజయం వరిస్తుందని పేర్కొన్నారు. ఆ జగన్మాత ఆశీస్సులతో ఈ దసరా పండుగ అందరి జీవితాలలో వెలుగులు నింపాలని, సుఖశాంతులతో, సిరి సంపదలతో తులతూగాలని,అన్ని పనులలో విజయాలు సాధించాలని,దుర్గాదేవి దీవెనలు,ఆశీస్సులు కుటుంబంలోని ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరుతూ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మంచాల నరసింహ,, మంచాల సుధాకర్ మంచాల కీర్తి,, మంచాల మనోహర్, , మంచాల వైష్ణవి,, మంచాల విగ్నేష్,, మహేశ్వరం జశ్విత్ మంచాల లక్ష్మమ్మ,, మంచాల ఝాన్సీ, , మంచాల సవిత తదితరులు పాల్గొన్నారు.

# రెండు, మూడు రోజుల్లో జూబ్లీ నోటిఫికేషన్

**హైదరాబాద్ :** జూబ్లిహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నికకు సంబంధించిన తుది ఓటర్ల జాబితాను మంగళవారం ఎన్నికల సంఘం విడుదల చేసింది. ఈ జా బితాలో 3,98,982 మంది ఓటర్లు ఉన్నారు, ఇందులో 2,07,367 మంది పురుషులు, 1,91,590 మంది మహిళలు , 25 ట్రాన్స్‌జెండర్లు ఉన్నారు. ఎన్నికల కమిషన్ ప్రకారం, తుది ఓటర్ల జాబితాలో గత ఎన్నికల కన్నా 1.61 శాతం ఎక్కువ మంది ఓటర్లు నమోదయ్యాయి. ఈ జాబితాలో ఉన్న 3,98,982 ఓటర్లు మొత్తం 407 పోలింగ్ స్టేషన్లలో ఓటు హక్కు వినియోగిచుకుంటారు. ప్రతి పోలింగ్ స్టేషన్‌లో సగటుగా 980 ఓటర్లు ఉన్నారు. ఓటర్లు తమ పేర్లు తుది ఓటర్ల జాబితాలో ఉన్నాయో లేదో సరిచూసుకోవడానికి ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్ లేదా వోటర్ హెల్ప్‌లైన్ యాప్‌లో డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. జాబితాలో పేర్లను చేర్చడానికి లేదా తీసివేయడానికి ఫిర్యాదులు దాఖలు చేయడానికి, ఫారం-6 (పేరు చేర్చడానికి), ఫారం-8 (పేరు, చిరునామా మొదలైనవి సరిచేయడానికి) ఉపయోగించవచ్చని ఈసీ తెలిపింది. కేంద్ర ఎన్నికల సంఘం అక్టోబర్ నాలుగు, ఐదు తేదీల్లో మీడియా సమావేశం ఏర్పాటు చేయనుంది. బీహార్ కు అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయనున్నారు. అదే సమయంలో జూబ్లిహిల్స్ ఉపఎన్నిక షెడ్యూల్ కూడా విడుదల చేస్తారు. బీహార్ లోనూ మంగళవారమే పూర్తి స్థాయి ఓటర్ల జాబితాను విడుదల చేశారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేసి ఓటర్ల జాబితాను పూర్తిగా సంస్కరించారు. దాదాపుగా అరవై లక్షలకుపైగా ఓటర్లను జాబితా నుంచి తొలగించారు. మరణించిన వారు, శాశ్వతంగా వలసపోయిన వారు అలాగే.. రెండు ఓట్లు ఉన్న వారు ఇలా అందర్నీ తొలగించారు ఈ ప్రయత్నంపై వివాదం ఏర్పడినప్పటికీ అంతా పారదర్శకంగా చేస్తున్నామని ఈసీ ప్రకటించింది. అందుకే బీహార్ ఓటర్ల జాబితాపై ఏమైనా అభ్యంతరాలు వస్తాయేమోనని ఈసీ నాలుగు రోజుల సమయం తీసుకున్నట్లుగా తెలుస్తోంది. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక రాజకీయంగా ఆసక్తికరంగా మారింది. భారత రాష్ట్ర సమితి సిట్టింగ్ సీటు కావడంతో ఎలాగైనా సీటును నెలబెట్టుకోవాలని ఆ పార్టీ ప్రయత్నిస్తోంది. అభ్యర్థిగా దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సతీమణి సునీతపేరును ఖరారు చేశారు. బీఆర్ఎస్ పార్టీ నేతలంతా విజయం కకోసం రంగంలోకి దిగారు. ఇక కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నందున తమ పాలనపై వ్యతిరేకత రాలేదని నిరూపించుకునేందుకు గెలిచి తీరాల్సిన పరిస్థితిలో పడింది. ఇప్పటికే కంటోన్మెంట్ ఉపఎన్నికల్లో గెలిచారు. అందుకే జూబ్లిహిల్స్ లోనూ సానుభూతి పని చేయదని.. తమ పార్టీ పాలనను మెచ్చి తమకే ఓట్లు వేస్తారని అనుకుంటున్నారు. ఈ నియోజకవర్గంలో మజ్లిస్ కు మంచి బలం ఉంది. ఆ పార్టీ పోటీ చేస్తే ఓ రకంగా పోరు ఉటుంది. పోటీ చేయకపోతే.. ఎవరికి మద్దతు ఇస్తుందన్నదానిపై ఫలితం ఆధారపడి ఉంటుందని అంచనా వేస్తున్నారు. త్రిముఖ పోటీ జూబ్లీహిల్స్ ఉపఎన్నికలపైన ప్రధాన పార్టీలు కోటి ఆశలు పెట్టుకున్నాయి. గెలిచేది ఒక్క నియోజవర్గమైనప్పటికీ ఆ లెక్కలు అధికారపార్టీ పనితీరుకు కొలమానంగా మారబోతున్నాయనే వాదనల నేపథ్యంలో అటు అధికార పార్టీతోపాటు ఇటు సిట్టింగ్ సీటు కోసం ప్రతిపక్ష బిఆర్ఎస్, మేము కూడా తగ్గేదే లేదంటూ బిజెపిలు ఇలా త్రిముక పోరుతో జూబ్లీహిల్స్‌లో ఢీ అంటే ఢీ అంటున్నాయి. త్వరలో నోటిఫికేషన్ విడుదలకానున్న వేళ ఓటర్ల లెక్కలపై తాజాగా క్లారిటీ ఇచ్చేసింది ఎలక్షన్ కమిషన్. ఓటర్ల లెక్కలను బట్టే అభ్యర్థుల తలరాతలు మారిపోతాయి. ఇన్నాళ్లు ఊహాజనిత కథనాలు, కాకిలెక్కలు ఇక చాలంటూ తాజాగా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఫైనల్ లెక్కలు విడుదల చేశారు ఎలక్షన్ కమిషన్ సీఈవో సుధర్శన్ రెడ్డి.అతి త్వరలో జరగబోయే జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నికకు సంబంధించిన ఫైనల్ ఓటర్ల జాబితా ప్రకారం నియోజకవర్గంలో మొత్తం ఓటర్ల సంఖ్య 3,99,000గా ఉందని ముఖ్య ఎన్నికల అధికారి సుధర్శన్ రెడ్డి ప్రకటించారు. జూలై 1, 2025ను అర్హత తేదీగా తీసుకుని సవరించిన జాబితాలో 2,07,382 మంది పురుషులు, 1,91,593 మంది మహిళలు, 25 మంది ట్రాన్స్‌జెండర్ ఓటర్లు ఉన్నారని తెలిపారు.లింగ నిష్పత్తి ప్రకారం ప్రతి వెయ్యి పురుషులకు 924 మహిళలుగా ఉండగా, ఈ జాబితాలో 6,106 మంది యువ ఓటర్లు (18?19 సంవత్సరాలు), 2,613 మంది వృద్ధులు (80 ఏళ్లుపైబడిన వారు), అలాగే 1,891 మంది వికలాంగులు ఉన్నారు. వీరిలో 519 మంది చూపు కోల్పోయిన వారు, 667 మంది కదలికల లోపం ఉన్న వారు, 311 మంది వినికిడి/మాట లోపం కలిగిన వారు ఉన్నారు. అంతేకాదు 722 మంది ఇతర కేటగిరీలకు చెందినవారు అండగా , విదేశీ ఓటర్లు 95 మంది ఉన్నారు.ఇటీవల సెప్టెంబర్ 2న విడుదలైన ప్రాథమిక జాబితాలో 3,92,669 ఓటర్లు ఉన్నారు. నిరంతర సవరణల తరువాత 6,976 మంది కొత్తగా చేర్చారు, 663 మందిని తొలగించారు. దీంతో మొత్తం సంఖ్య 3,98,982కి చేరింది. సేవా ఓటర్లను కలుపుకుని తుది సంఖ్య 3,99,000 గా తేలింది. ఓటర్ల సంఖ్య ఆధారంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఉపఎన్నిక నిర్వహణకు 139 కేంద్రాల్లో 407 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.




# కవిత రాజీనామా ఆమోదానికి బ్రేక్

**హైదరాబాద్ :** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పార్టీ ప్రాథమిక సభ్యత్వంతో పాటు తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. నిజామాబాద్ స్థానిక సంస్థల నియోజకవర్గం నుంచి ఎమ్మెల్సీగా కల్వకుంట్ల కవిత ఎన్నికయ్యారు. 2021లో ఆమె నిజామాబాద్ స్థానిక సంస్థల నియోజకవర్గం నుంచి ఎమ్మెల్సీగా గెలిచారు. నాడు బీఆర్ఎస్ అధికారంలో ఉండటంతో నిజామాబాద్ పరిధిలోని స్థానిక సంస్థలలో ఎక్కువ భాగం బీఆర్ఎస్ చేతిలోనే ఉండేవి. అలాగే ఎమ్మెల్యేలు కూడా ఎక్కువ సంఖ్యలో నాడు నిజామాబాద్ జిల్లాలో ఉన్నారు. దీంతో నిజామాబాద్ జిల్లా నుంచి స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా కల్వకుంట్ల కవిత సులువుగా ఎన్నికయ్యారు. పెద్దల సభలోకి అడుగు పెట్టారు. అయితే ఆమె ఇటీవల బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి తాను రాజీనామా చేస్తున్నట్లు కల్వకుంట్ల కవిత ప్రకటించారు. కవిత పదవీకాలం మరో రెండేళ్ల సయం ఉంది. స్పీకర్ ఫార్మాట్ లోనే రాజీనామా ఆమోదించినప్పటికీ కల్వకుంట్ల కవిత రాజీనామా మాత్రం ఆమోదం పొందలేదు.అలాగే పార్టీ పరంగా వచ్చిన ఎమ్మెల్సీ పదవికి కూడా తాను రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. బీఆర్ఎస్ తనను సస్పెండ్ చేయడంతో తనకు పార్టీ పరంగా వచ్చిన పదవులను కూడా వదులు కున్నారు. అయితే ఇంత వరకూ ఆమె రాజీనామా మాత్రం ఆమోదం పొందలేదు. శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఇప్పటికే కల్వకుంట్ల కవితతో ఫోన్ లో మాట్లాడి ఆవేశంతో నిర్ణయం తీసుకోవద్దని, ఆలోచించి రాజీనామాపై నిర్ణయం తీసుకోవాలని సూచించారు. అయితే తాను ఆలోచించి ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసినట్లు కల్వకుంట్ల కవిత చెప్పారని తెలిసింది. అయితే బీఆర్ఎస్ ఎమ్మెల్సీ రాజీనామాను మాత్రం శాసనమండలి ఛైర్మన్ ఇప్పటి వరకూ ఆమోదించలేదు.తాజాగా స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి షెడ్యూల్ విడుదలయింది. ఈ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలను సాధించిన తర్వాత మాత్రమే ఆమె రాజీనామా ఆమోదం పొందుతుందన్న కామెంట్స్ బీఆర్ఎస్ నేతలే అంటున్నారు. ఇప్పుడు రాజీనామా ఆమోదించినా స్థానిక సంస్థలలో బీఆర్ఎస్ బలంగా ఉందని, అందుకే లోకల్ బాడీస్ ఎన్నికల తర్వాత కవిత రాజీనామా ఆమోదించే అవకాశముందని చెబుతున్నారు. మరొకవైపు పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ సొంత జిల్లా కావడంతో ఈ ఎమ్మెల్సీ స్థానానికి బాగా ప్రాధాన్యత ఏర్పడింది. సెప్టెంబర్ 3వ తేదీన కల్వకుంట్ల కవిత రాజీనామా చేసినప్పటికీ ఇప్పటి వరకూ ఆమోదించలేదన్నది బీఆర్ఎస్ వర్గాల వాదన. మొత్తం మీద స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ వెలువడటంతో ఇక ఫలితాల తర్వాత మాత్రమే రాజీనామా ఆమోదం పొందే అవకాశముందని అంటున్నారు. కవిత కూడా ఇదే రకమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు



**లండన్ లో సంచలన వ్యాఖ్యలు**

భారత రాష్ట్ర సమితి బహిష్కృత నేత.. జాగృతి అధినాయకురాలు కలవకుండా కవిత ప్రస్తుతం లండన్ లో ఉన్నారు. బతుకమ్మ సంబరాలలో పాల్గొంటున్నారు. ఇటీవల కాలంలో ఆమె తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో కేంద్ర బిందువుగా మారారు. రోజుకో తీరుగా సంచలన వ్యాఖ్యలు చేస్తూ తెలంగాణ రాజకీయాలను షేక్ చేస్తున్నారు.లండన్ లో జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న కల్వకుంట్ల కవిత.. ఒకసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రజలు కోరుకుంటే తాను పార్టీ పెడతానని స్పష్టం చేశారు. పార్టీ ఏర్పాటు విషయంలో తనకంటూ కొన్ని లక్ష్యాలు ఉన్నాయని కవిత వ్యాఖ్యానించారు. ఎన్నికలకు ఇంకా సమయం ఉంది కాబట్టి పార్టీ ఏర్పాటు విషయంలో ఆమె ఆచితూచి నిర్ణయం తీసుకునే అవకాశం కనిపిస్తోంది. ఇప్పటికే కొంతమంది నేతలతో ఆమె సమాలోచనలు జరిపారు. ఇటీవల కాలంలో కూడా తన నివాసంలో ముఖ్య కార్యకర్తలతో ఆమె వరుసగా సమావేశాలు కూడా నిర్వహించారు. ఆ సమావేశాలలో ఆమె రాజకీయ పార్టీ ఏర్పాటు చేస్తారని ప్రచారం జరిగినప్పటికీ.. అది కార్యరూపం దాల్చలేదు. భారత రాష్ట్ర సమితిపై కూడా కల్వకుంట్ల కవిత ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 20 సంవత్సరాల పాటు తాను భారత రాష్ట్ర సమితిలో ఉన్నానని.. పార్టీ ఎదుగుదల కోసం తన కృషి చేశానని.. ఇప్పుడు ఆ పార్టీ నుంచి సస్పెండ్ చేశారని కవిత వ్యాఖ్యానించారు. భారతీయ జనతా పార్టీ డిఎన్ఏ తనకు సరిపడదని.. కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లే ఉద్దేశం లేదని.. రాజకీయ కార్య క్షేత్రాన్ని ప్రజలు కోరుకున్న విధంగా ఏర్పాటు చేస్తానని కవిత పేర్కొన్నారు. కల్వకుంట్ల కవిత రాజకీయ పార్టీ పెడతారని మొన్నటి దాకా ప్రచారం జరిగిన నేపథ్యంలో.. కవితే నేరుగా స్పష్టం చేయడంతో.. ఇప్పట్లో ఆమె పార్టీ పెట్టే అవకాశాలు లేవని తెలుస్తోంది. ఏది ఏమైనప్పటికీ సంచలన వ్యాఖ్యలతో మరోసారి కల్వకుంట్ల కవిత తెలంగాణ రాజకీయాలలో సంచలనంగా మారారు.

# దేశవ్యాప్తంగా పెరుగుతున్న ఫ్లూ కేసులు

**హైదరాబాద్ :** దేశవ్యాప్తంగా ఊ3ఔ2 ఫ్లూ కేసులు వేగంగా పెరుగుతున్నాయి. ఇది సాధారణ ఫ్లూ లాగా అనిపించే ఒక రకమైన ఇన్ఫ్లూఎంజా వైరస్, కానీ దాని లక్షణాలు ఎక్కువ కాలం ఉంటాయి. ఈ వైరస్ బారిన పడిన వ్యక్తులు అధిక జ్వరం, నిరంతర దగ్గు, గొంతు నొప్పి, శరీర నొప్పులు వంటి లక్షణాలను అనుభవిస్తారని వైద్యులు అంటున్నారు. ఇది చాలా సందర్భాలలో తగ్గినా, కొంతమంది వ్యక్తులకు ఇది మరింత ప్రమాదకరం కావచ్చని హెచ్చరిస్తున్నారు.ఎవరికి ఎక్కువ ప్రమాదం ఉంటుందంటే ఫ్లూ బలహీనమైన రోగనిరోధక వ్యవస్థ ఉన్నవారిని ప్రభావితం చేస్తుంది. వృద్ధులు, చిన్నపిల్లలు, గర్భిణీ స్త్రీలు, ఉబ్బసం, మధుమేహం లేదా గుండె జబ్బులు వంటి ముందస్తు వైద్య పరిస్థితులు ఉన్నవారు ఈ వైరస్ బారిన పడే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. మీరు 5 సంవత్సరాల కంటే తక్కువ లేదా 65 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉంటే ప్రత్యేక శ్రద్ధ వహించండి. ఈ వ్యక్తులకు సాధారణం కంటే తక్కువ రోగనిరోధక శక్తి ఉంటుంది. కాబట్టి ఇన్ఫెక్షన్లు త్వరగా అభివృద్ధి చెందుతాయి. జాగ్రత్త పడకుంటే తీవ్రంగా మారవచ్చు.ఈ ఫ్లూ లక్షణాలు సాధారణ వైరల్ ఇన్ఫెక్షన్‌ల మాదిరిగానే ఉంటాయి. కానీ అవి ఎక్కువ కాలం ఉంటాయి. రోగులు అధిక జ్వరం, గొంతు నొప్పి, దగ్గు, తలనొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, నిరంతర అలసట వంటి లక్షణాలు ఉంటాయని వైద్యులు సూచిస్తున్నారు. ను అనుభవిసరు. కొన్ని సందర్భాల్లో, వాంతులు, విరేచనాలు కూడా గమనించవచ్చు. జ్వరం కొనసాగితే, శ్వాస తీసుకోవడం కష్టమైతే, వెంటనే వైద్యుడిని సంప్రదించాలని వైద్యులు సలహా ఇస్తున్నారు.ఫ్లూ నివారణకు పరిశుభ్రత, అప్రమత్తత అవసరమని నిపుణులు అంటున్నారు. రద్దీగా ఉండే ప్రదేశాలలో క్రమం తప్పకుండా చేతులు కడుక్కోవడం, మాస్క్ ధరించడం, అనారోగ్య వ్యక్తుల నుండి దూరం పాటించడం చాలా అవసరం. దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు నోటిని కప్పుకోవడం, ఉపయోగించిన టిష్యూలను సరిగ్గా పారవేయడం వల్ల ఇన్ఫెక్షన్ వ్యాప్తి చెందకుండా నిరోధించవచ్చు. అంతేకాకుండా, సమతుల్య ఆహారం, తగినంత నిద్ర, తేలికపాటి వ్యాయామం రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. ప్రతి సంవత్సరం, ముఖ్యంగా శీతాకాలం రాకముందే ఫ్లూ వ్యాక్సిన్ తీసుకోవాలని వైద్యుల సూచిస్తున్నారు.ఒక వ్యక్తికి చాలా రోజులుగా అధిక జ్వరం, నిరంతర దగ్గు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఉంటే, దానిని తేలికగా తీసుకోకండి. మందుల కోసం వైద్యుడిని సంప్రదించడం, అవసరమైతే పరీక్షలు చేయించుకోవడం చాలా ముఖ్యం. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు, వృద్ధులు, పిల్లల విషయంలో, వెంటనే వైద్య సహాయం తీసుకోవాలి.

## రెండో దశ నీట్ సీట్ల కేటాయింపు జాబితా విడుదల

**హైదరాబాద్ :** తెలంగాణలో రెండో దశ ఎంబీబీఎస్, బీడీఎస్‌లో ప్రవేశాల కోసం ఎదురు చూస్తున్న వాళ్లకు గుడ్ న్యూస్. ఇప్పటికే తమకు కావాల్సిన కాలేజీలో సీట్లను ఎంపిక చేసుకున్న విద్యార్థులు వాటి ఫలితాల కోసం ఎంతగానో ఎదురు చూస్తున్నారు. వారి ఎదురు చూపులకు తగ్గట్టుగానే కాళోజీ నారాయణరావు యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ ఆ రెండో దశ సీట్ల కేటాయింపు వివరాలను వెబ్‌సైట్‌లో పెట్టింది. రెండో దశలో ఎంబీబీఎస్, బీడీఎస్ సీట్ల కేటాయింపునకు సంబంధించిన వివరాలు తెలుసుకునేందుకు విద్యార్థులు అధికారిక వెబ్‌సైట్‌లోకి లాగిన్ అవ్వాల్సిన పని లేదు. నేరుగా అధికారిక వెబ్‌సైట్‌లోకి వెళ్లి సెకండ్ ఫేజ్ సీట్ల కేటాయింపు వివరాలను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. పీడీఎఫ్ ఉన్న వివరాల్లో మీ పేరు మీకు కేటాయించిన కాలేజీ వివరాలను చెక్ చేసుకోవచ్చు. డౌన్‌లోడ్ చేసిన సెకండ్ ఫేజ్ ఎంబీబీఎస్, బీడీఎస్ జాబితా పీడీఎఫ్‌లో ర్యాంకులు, రోల్ నెంబర్ వారిగా కేటాయించిన కాలేజీల వివరాలు ఇచ్చారు. అందులో మీరు మీ మెరిట్ ఆధారంగా సాధించిన కాలేజీ గురించి చూడొచ్చు. ఇందులో ర్యాంకు, కేటగిరి, రిజర్వేషన్లు ఇతర ప్రాధాన్యతల ఆధారంగా కేటాయింపులు జరిగాయి. వాటిని చెక్ చేయవచ్చు. మీ పేరుకు ఎదురుగా అన్ని వివరాలు పొందుపరిచారు. మీరు డౌన్‌లౌడ్ చేసిన రెండో దశ ఎంబీబీఎస్, బీడీఎస్, పీడీఎఫ్‌ను ప్రింట్ తీసి పెట్టుకోవాలి. ఇందులో మీకు కేటాయించిన కాలేజీ నచ్చినట్టు అయితే తర్వాత ప్రక్రియ పూర్తి చేయాలి. ఆ కాలేజీకి వెళ్లి ఫీజు చెల్లించి మిగతా వివరాలు అందజేయాలి. అప్పుడే మీకు కేటాయించిన సీటు మీకు కన్ఫామ్ అవుతుంది. లేకుంటే గడువు లోపు ఈ పని పూర్తి చేయకుంటే మాత్రం సీట్లు క్యాన్సిల్ అయ్యే అవకాశం ఉంటుంది. మీరు నీట్ అప్లికేషన్ నింపేటప్పుడు ఇచ్చిన మెయిల్, ఫోన్ నెంబర్‌కి కూడా వివరాలు పంపించారు. ఒక్కసారి చెక్ చేసుకోండి. కొన్ని సార్లు మెయిల్‌లో వివరాలు స్పాన్‌లోకి వెళ్లి ఉంటాయి. అందులో కూడా చెక్ చేయాల్సిన అవసరం ఉంది. మీకు కేటాయించిన కాలేజీ పేరుతో మీకు అలాట్మెంట్ లెటర్ వచ్చి ఉంటుంది. దాన్ని డౌన్‌లోడ్ చేయాలి అంటే కచ్చితంగా అధికారిక వెబ్‌సైట్‌లోకి లాగిన్ కావాలి. అప్పుడే దాన్నిడౌన్ లోడ్ చేసుకోగలరు. కాలేజీకి వెళ్లినప్పుడు కచ్చితంగా ఇది ఇస్తేనే మీరు తర్వాత ప్రక్రియ పూర్తి చేయడానికి వీలవుతుంది. డౌన్‌లోడ్ చేసిన తర్వాత ఎంబీబీఎస్ అభ్యర్థులు నలభై వేలు, బీడీఎస్ అభ్యర్థులు ఇరవై వేలు చెల్లించాలి. అలా చెల్లించిన తర్వాత మీ సీటును హోల్డ్ చేస్తారు. ఒక తేదీని మీకు ఇస్తారు. ఆ తేదీ లోపు మీరు కాలేజీకి వెళ్లి మిగతా ప్రక్రియ పూర్తి చేయాలి. ఆన్‌లైన్‌లో వివరాలు అందివ్వకుండా కూడా కాలేజీకి వెళ్లినా ప్రయోజనం ఉండదు. ఈ రెండింటిలో ఏది చేయకున్నా సరే మీ సీటును రద్దు చేస్తారు. తర్వాత విడత కౌన్సెలింగ్స్‌లో ఆ సీటును ఉంచుతారు. అందుకే కచ్చితంగా ఆన్‌లైన్ ఆఫ్‌లైన్ ప్రక్రియ పూర్తి చేయాలి. నచ్చిన సీటు రాని వాళ్లు తర్వాత విడత కౌన్సెలింగ్‌లో పాల్గొనవచ్చు.

## మీరు ప్రయాణించే రోడ్డు గుంతలు పడిందా..? మొబైల్‌తో ఆ సమస్య...

**కరీంనగర్ :** కరీంనగర్ జిల్లాలో ఒక వ్యక్తి రోడ్డు బాగా లేదని అక్కడే కూర్చొని నిరసన తెలిపాడు. ఇందుకు సంబంధించిన వార్త వైరల్ గా మారింది. అయితే చాలామంది అతడు చేసేది చాలా కరెక్ట్ అని సోషల్ మీడియాలో కామెడీ చేశారు. అయితే అతడు చేసే పనిని మనం కూడా చేసే అవకాశం ఉంటుంది. కానీ నిరసన ద్వారా కాకుండా ప్రభుత్వానికి రోడ్డు సమస్య తెలియజేయవచ్చు. అయితే సాధారణంగా ఈ సమస్య ప్రభుత్వానికి తెలపాలంటే కాస్త ఇబ్బందులే ఉంటాయి. కానీ ఆన్లైన్లో దీని గురించి తెలిపితే ప్రభుత్వం వెంటనే స్పందించే అవకాశం ఉంటుంది.ప్రతిరోజు ప్రయాణం చేసే సమయంలో గుంతలు పడే రోడ్లు.. ధ్వంసం అయ్యే రోడ్లు చూస్తూ ఉంటాం. కానీ రోడ్డు బాగా ఉండాలని కోరుకుంటాం. అయితే ఈ సమస్యను ఇతరులు ప్రభుత్వానికి చెబితే బాగుండు అని కొందరు అనుకుంటే.. మరికొందరు మాత్రం రకరకాల మాధ్యమాల ద్వారా ఈ విషయాన్ని తెలియజేస్తూ ఉంటారు. అయితే ఇకనుంచి ఆన్లైన్లో దీనిని తెలిపి రోడ్డు సమస్యను పరిష్కరించుకోవచ్చు. అందుకోసం మొబైల్ లోని ఈ వెబ్సైట్ను ఓపెన్ చేయాల్సి ఉంటుంది.ఉనీనీణశ్రీవ లోకి వెళ్లిన తర్వాత అఖ ఐతీజీఏ అని టైప్ చేయాలి. ఇలా డిస్ప్లే అయినా మొదటి వెబ్సైట్లోకి వెళ్ళాలి. ఇక్కడ ఏ ప్రాంతంలో అయితే సమస్య ఉందో.. దాని గురించిన పూర్తి వివరాలు అందించాలి. అయితే అంతకుముందు రోడ్డు ఫోటోలు తీసుకోవాలి. ఇప్పుడు వెబ్సైట్లో పూర్తి వివరాలు అందించిన తర్వాత ఫోటో ఆప్షన్ వద్ద క్లిక్ చేసి రోడ్డు సమస్య ఉన్న ఫోటోలను అప్లోడ్ చేయాలి. ఇలా అప్లోడ్ చేసిన తర్వాత 15 లేదా 20 రోజుల్లో ఈ రోడ్డు సమస్య పరిష్కారం అయ్యే అవకాశం ఉంటుంది.ఎందుకంటే ఈ రోడ్డు సమస్య లపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా కొందరిని నియమించింది. వీరికి ఇలాంటి ఫిర్యాదులు అందిన వెంటనే ఆయా గ్రామాలు లేదా పట్టణాల్లోకి సంబంధిత అధికారులు లేదా సిబ్బందిని పంపి రోడ్డు సమస్యను పరిష్కరిస్తారు. ఇది ప్రభుత్వానికి చెందిన వెబ్సైట్ కావడంతో ఇందులో పౌరులు ఎవరైనా ఫిర్యాదు చేసుకునే అవకాశం ఉంటుంది. అయితే ఫిర్యాదు చేసే సమయంలో ఆ సమస్య నిజమైనదిగా ఉండాలి. కొందరు తప్పుడు ఫోటోలు పెట్టి సమయాన్ని వృధా చేసే అవకాశం ఉంటుంది. అలా చేస్తే అప్లోడ్ చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంటుంది. అందువల్ల రోడ్డుకు సంబంధించిన ఎలాంటి సమస్య ఎదుర్కొంటున్నా.. ఈ విధంగా పరిష్కరించుకోవచ్చు.

## తీన్మార్ మల్లన్నపై నెట్టింట సెటైర్లు



**హైదరాబాద్ :** ఏపీలో పక్కన పెడితే.. తెలంగాణలో రాజకీయ పార్టీలు కొత్తవి పుట్టుకొస్తున్నాయి. గతంలో వివిధ పార్టీలు మారిన వారు.. ఆ పార్టీల ద్వారా పదవులు పొందిన వారు కొత్త రాజకీయ క్షేత్రాలను ఏర్పాటు చేస్తున్నారు. అందులో తీన్మార్ మల్లన్న కూడా ఒకడు. గతంలో తీన్మార్ మల్లన్న బిజెపిలో చేరారు. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ద్వారా ఎమ్మెల్సీ అయ్యారు. కొంతకాలానికి ఆ పార్టీకి వ్యతిరేక స్వరం వినిపించడం మొదలుపెట్టారు. చివరికి ఆ పార్టీ నుంచి బయటికి వచ్చారు. ఇప్పుడు ఎమ్మెల్సీగా కొనసాగుతూనే కొత్త రాజకీయ పార్టీని ఏర్పాటు చేశారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలున్న నేపథ్యంలో తన పార్టీని విస్తరించే పనిని మొదలుపెట్టారు. ఇందులో భాగంగానే జిల్లాల వారీగా కమిటీలను ఏర్పాటు చేస్తున్నారు. అధ్యక్షులను నియమిస్తున్నారు.తాజాగా తీన్మార్ మల్లన్న తన పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఆ సమావేశంలో భవిష్యత్తు విధివిధానాలను ప్రకటించారు. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ.. సమావేశం ముగిసిన తర్వాత కార్యకర్తలతో తీన్మార్ మల్లన్న బయటికి వచ్చారు.. ఈ సందర్భంగా అక్కడ నిర్వహించిన విలేకరుల సమావేశంలో తీన్మార్ మల్లన్న పార్టీ కార్యకర్తలు రెచ్చిపోయి మాట్లాడారు. ఒక కార్యకర్త అయితే వీరావేశంలో మాటలు మాట్లాడారు. తీన్మార్ మల్లన్న దేశానికి ప్రధానమంత్రి అవుతాడని.. తెలంగాణ నుంచి ఆ అదృష్టాన్ని పొందిన వ్యక్తి అవుతాడని పేర్కొన్నారు. అంతేకాదు తీన్మార్ మల్లన్న నాయకత్వం వర్ధిల్లాలి అంటూ ఆ కార్యకర్త చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో సంచలనం సృష్టిస్తున్నాయి.తీన్మార్ మల్లన్న పార్టీ కార్యకర్తలు చేసిన వ్యాఖ్యల పట్ల సోషల్ మీడియాలో విమర్శలు వ్యక్తం అవుతున్నాయి..” మొదట్లో బిజెపిలో ఉన్నాడు. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరాడు. అందులో ఎమ్మెల్సీ అయ్యాడు. చివరికి పార్టీ తీసుకున్న విధానాలను ప్రశ్నించాడు. ఆ పార్టీ సస్పెండ్ చేసింది. పార్టీ నుంచి ఎమ్మెల్సీగా గెలిచి దానికి మాత్రం రాజీనామా చేయలేదు. ఇప్పుడేమో రాజకీయ పార్టీ పెట్టాడు. రాజకీయ పార్టీ పెట్టి కొద్ది రోజులు కూడా కాకముందే తన కార్యకర్తలకు భజనలు అలవాటు చేశాడు. తనని ఏకంగా ముఖ్యమంత్రిని చేసుకున్నాడు. ఇప్పుడు ప్రధానమంత్రిని కూడా చేసేసుకున్నాడు. ఇది మామూలు కామెడీ కాదు. వాస్తవానికి ఎవరైనా సున్నా నుంచి ఎదుగుతారు. తీన్మార్ మల్లన్న మాత్రం ఏకంగా ప్రధానమంత్రి పీఠానికి సూటి పెట్టాడని” నెటిజన్లు అంటున్నారు.ఓ సామాజిక వర్గం వారిని తీన్మార్ మల్లన్న తీవ్రస్థాయిలో విమర్శించారు. ఈ నేపథ్యంలోనే తీన్మార్ మల్లన్న ను ఉద్దేశించి ప్రధానమంత్రి అని వ్యాఖ్యలు చేసిన వీడియో బయటకి రావడంతో ఆ సామాజిక వర్గం వారు రెచ్చిపోతున్నారు. ఎమ్మెల్సీ గా ఉన్న వ్యక్తి ప్రధాన మంత్రి ఎలా అవుతాడంటూ ఎద్దేవా చేస్తున్నారు.




# థియేటర్‌లో ఆదరణ లేదు.. ఓటీటీలో మాత్రం ఘాటికి మంచి రెస్పాన్స్ !

సీనియర్ నటి అనుష్క శెట్టి ప్రధాన పాత్రలో నటించిన లేటెస్ట్ మూవీ 'ఘాటి' రీసెంట్‌గా అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్‌కు వచ్చింది. దర్శకుడు క్రిష్ జాగర్లమూడి రూపొందించిన ఈ యాక్షన్ డ్రామా సినిమాపై విడుదలకు ముందు భారీ అంచనాలు ఏర్పడినప్పటికీ, విడుదల తర్వాత మాత్రం ప్రేక్షకుల్లో మిక్స్‌డ్ రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమాలో అనుష్క శెట్టి ఓ పవర్‌ఫుల్ పాత్రలో కనిపించారు. ఆమె ఎమోషనల్ సీన్స్‌లో చూపిన నటనకు ప్రేక్షకుల నుంచి ప్రశంసలు అందుతున్నాయి. ముఖ్యంగా ఒక పూజా సీన్ ఆమె కెరీర్‌లో హైలైట్‌గా నిలిచిందని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. మరికొందరు ఆమె పెర్ఫార్మెన్స్‌ను "సలార్", "కేజీఎఫ్" లెవెల్‌కి పోల్చుతూ ప్రశంసించారు. అయితే అనుష్క నటన ఎంతగానో మెప్పించినా, సినిమా కథ, స్క్రీన్‌ప్లే మాత్రం ప్రేక్షకులను అంతగా ఆకట్టుకోలేకపోయాయి. పేసింగ్ నెమ్మదిగా ఉందని,ఇంటర్వెల్ వరకూ కథ సాగదీసినట్టుంది అని, కొన్ని యాక్షన్ సీన్స్ పండించలేకపోయాని చెప్పుకొస్తున్నారు. సినిమాలో కూడా కొత్తదనం లేదని, స్లోగా కథ నడిచినట్టు అనిపించిందని ప్రేక్షకుల నుండి విమర్శలు వినిపిస్తున్నాయి. కొన్ని సీన్లు రిపిటేటివ్‌గా అనిపించాయని కూడా విమర్శలు వచ్చాయి. కొన్నిచోట్ల విజువల్స్ ఆకట్టుకున్నటికీ, పూర్తిగా ప్రభావితం చేయలేకపోయాయి. బీజీఎం కొన్ని సీన్లలో బాగున్నా, ఎమోషనల్ కంటెంట్‌ను బలంగా తీసుకురాలేదన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది. మొత్తంగా సినిమా థియేటర్స్‌లో అంతగా అలరించలేకపోయింది. సెప్టెంబర్ 26 నుండి అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ అవుతున్న ఘాటి నంబర్ వన్ ట్రెండింగ్ లో దూసుకుపోతున్నట్టుగా తెలుస్తుంది. 40 కోట్ల బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మించారు. క్రిష్-అనుష్క కాంబినేషన్‌లో వచ్చిన సినిమా కాబట్టి హోప్స్ భారీగానే పెట్టుకున్నారు. కాని మూవీ చూశాక ప్రేక్షకులు అంతగా సంతృప్తి చెందలేదు.



# ఆమె లేకపోతే ఇదంతా నా వల్ల అయ్యేదే కాదు : హీరో అజిత్

కోలీవుడ్‌లో నటుడు అజిత్ రూటే సపరేట్ అని చాలాసార్లు చెప్పుకున్నాం. ఆయన లోకమే వేరు. అజిత్ ది చాలా క్రియేటివ్ మైండ్. మొదటి నుంచి నటనపై దష్టి సారించి అగ్ర కథానాయకుడిగా ఎదిగారు. ఆ మధ్య ఒక ప్రముఖ విశ్వవిద్యాలయం విద్యార్థులకు హెలీకాప్టర్ టెస్ట్ పైలెట్ గానూ,ఎడ్వైజర్ గానూ వ్యవహరించారు. ఆ తరువాత గన్ షూటింగ్ పోటీల్లోనూ పాల్గొన్నారు. ఆ తరువాత బైక్ రేసుల్లోనూ పాల్గొన్నారు. ఇటీవల అంతర్జాతీయ స్థాయి కారు రేసుల్లోను పొల్గొంటూ పతకాలను సాధిస్తున్నారు. అజిత్ కుమార్ రేసింగ్ పేరుతో సొంతంగా పందెం పోటీలు సంస్థను ప్రారంభించారు. అలా తన రేస్ టీమ్‌తో ఇప్పటికే దుబాయి, బెల్జియం వంటి దేశాల్లో కార్ రేస్సుల్లో పోటీ చేసి తృతీయ స్థాయి పతకాలను గెలిచారు. తాజాగా శని, ఆదివారాల్లో స్పెయిన్‌లో జరిగిన కార్ రేస్సుల్లో పాల్గొని మరోసారి కాంస్య పతాకాన్ని గెలిచారు. కాగా ఈయన తాజాగా కథానాయకుడిగా నటించిన గుడ్ బ్యాడ్ అగ్లీ చిత్రం మంచి విజయాన్ని సాధించింది. దీంతో త్వరలో కొత్త చిత్రానికి రెడీ అవుతున్నారు. ఇది అజిత్ నటించే 64వ చిత్రం అవుతుంది. ఈ సందర్భంగా అజిత్ ఒక భేటీలో పేర్కొంటూ తన తదుపరి కార్ రేస్ పోటిలో ఇండియన్ సినిమాను ప్రమోట్ చేయనున్నారని తెలిపారు. అలా తన కారుపై ఇండియా సినిమా లోగో ను పొందుపరచనున్నట్లు చెప్పారు. తన భార్య శాలిని గురించి పేర్కొంటూ ఆమె ఎన్నో బాధ్యతలను నిర్వహిస్తోందని చెప్పారు. ఆమె సహకారం లేకపోతే ఇదంతా చేయడం తన వల్ల అయ్యేది కాదన్నారు. తాను లేనప్పుడు ఇల్లు, పిల్లల బాధ్యతలు తానే చూసుకుంటోందని చెప్పారు. తాను పిల్లల్ని చూడడం కూడా అరుదైపోయిందన్నారు. మీరు ఇష్టమైనది చేయాలనుకుంటే కొన్ని సమయాల్లో కొన్ని త్యాగం చేయక తప్పదన్నారు. తాను కొడుకు ఆద్విక్ కూడా బైక్ రేసీలంటే ఇష్టమే నన్నారు. తన గో కార్డింగ్ ప్రారంభించారని, అయితే అందులో ఇంకా పూర్తి శ్రద్ధ పెట్టలేదని పేర్కొన్నారు. సినిమా అయినా, రేసులు అయినా తన భావాలను పిల్లలపై బలవంతంగా రుద్దనన్నారు. వారు ఏం చేయాలనుకుంటారో అందుకు తన మద్దతు ఉంటుందని అజిత్ స్పష్టం చేశారు.




# విష్ణు విశాల్ నుంచి మరో క్రేజీ థ్రిల్లర్.. 'ఆర్యన్' టీజర్ విడుదల

ప్రముఖ తమిళ నటుడు విష్ణు విశాల్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ చిత్రం 'ఆర్యన్'. ప్రవీణ్ కె దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకు రానుంది. తెలుగు, తమిళ భాషల్లో ఏకకాలంలో రూపొందుతున్న ఈ సినిమా టీజర్‌ను మంగళవారం విడుదల చేశారు. 'ఆర్యన్' టీజర్.. ఒక హత్య కేసు దర్యాప్తు నేపథ్యంలో మొదలయ్యే డార్క్ ఇంటెన్స్ ప్రపంచాన్ని పరిచయం చేస్తూ ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగింది. విష్ణు విశాల్ ఇందులో శక్తివంతమైన పోలీస్ అధికారి పాత్రలో కనిపించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఆయన గతంలో నటించిన సంచలన థ్రిల్లర్ 'రాట్ససన్' తర్వాత మరోసారి పవర్‌ఫుల్ పోలీస్‌గా కనిపించనుండటంతో ఈ సినిమాపై అంచనాలు భారీగా పెరిగాయి. విష్ణు విశాల్‌తో పాటు సెల్వరాఘవన్, శ్రద్ధా శ్రీనాథ్, మానస చౌదరి తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రముఖ సంగీత దర్శకుడు జిబ్రాన్ ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రాన్ని శుభ్ర, ఆర్యన్ రమేష్, విష్ణు విశాల్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

# మన శంకరవరప్రసాద్ గారు: శశిరేఖ అందాన్ని చూశారా?

మెగాస్టార్ చిరంజీవి కొణిదెల హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ మన శంకరవరప్రసాద్‌గారు సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో నయనతార కథానాయికగా నటిస్తోంది. ఈ మధ్యే చిరు-నయనతార కాంబినేషన్‌లో ఓ సాంగ్ షూటింగ్ కూడా పూర్తయింది. తాజాగా ఈ మూవీ నుంచి నయనతార ఫస్ట్‌లుక్ రిలీజ్ చేశారు. ఆమె పాత్ర పేరును శశిరేఖగా పరిచయం చేశారు.

పసుపురంగు చీరలో, కొప్పున పూలెట్టుకుని, చేతిలో ఓ గొడుగు పట్టుకుని ముసిముసి నవ్వులు నవ్వుతోంది నయన్. రేపు (అక్టోబర్ 2న) దసరా కానుకగా ఓ సర్‌ప్రైజ్ ఉంటుందన్నారు. అంటే మూవీ నుంచి ఏదైనా గ్లింప్స్ విడుదల చేసే అవకాశం ఉండొచ్చన్నమాట! ఇక ఈ చిత్రాన్ని అర్చన సమర్పణలో సాహు గారపాటి, సుస్మిత కొణిదెల నిర్మిస్తున్నారు. ఈ చిత్రం 2026 సంక్రాంతికి విడుదలవుతోంది.






# ధనుష్ 'తేరే ఇష్క్ మే' టీజర్ విడుదల

తనకు బాలీవుడ్‌లో రాన్‌జానా వంటి సూపర్ హిట్‌ని అందించిన దర్శకుడు ఆనంద్ ఎల్ రాయ్‌తో ధనుష్ ఒక సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. 'తేరే ఇష్క్ మే' అంటూ రాబోతున్న ఈ సినిమాలో ధనుష్ ఎయిర్‌ఫోర్స్ అధికారిగా కనిపించబోతున్నాడు. ఈ సినిమాలో కృతి సనన్ కథానాయికగా నటించబోతుండగా.. ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నాడు. ఈ చిత్రం హిందీతో పాటు తమిళంలో నవంబర్ 28న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ టీజర్ చూస్తుంటే.. ధనుష్ ప్రేమలో మోసపోయిన వ్యక్తిగా కనిపించబోతున్నట్లు తెలుస్తుంది. నా తండ్రిని దహనం చేయడానికి బనారస్ (కాశీ) వెళ్లాను. అప్పుడే నీకోసం కొంత పవిత్ర గంగాజలం తేవాలి అనుకున్నాను. నువ్వు కొత్త జీవితం ప్రారంభించబోతున్నావు కదా. కనీసం నీ పాత పాపలను కడుక్కో. అంటూ కృతితో ధనుష్ చెప్పే డైలాగ్ టీజర్‌కే హైలైట్‌గా నిలిచింది. ఈ సినిమాకు హిమాన్షు శర్మ, నీరజ్ యాదవ్ కథను అందిస్తుండగా.. ఆనంద్ ఎల్ రాయ్ దర్శకత్వం వహిస్తున్నాడు. భూషణ్ కుమార్, కృష్ణ కుమార్, ఆనంద్ ఎల్ రాయ్, హిమాన్షు శర్మ సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.